



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 13 జూలై 2025 పేజీలు 10


## ఎల్బీనగర్ నియోజకవర్గంలో
# ఎంపీ ఈటల పర్యటన



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గంలోని హయత్ నగర్, నాగోల్ డివిజన్లలో ఎంపీ ఈటల రాజేందర్ శనివారం పర్యటించారు. ముందుగా హయత్ నగర్ లో ఆయన పర్యటిస్తూ జీరో కాలికంగా ఉన్న కుమ్మరి కుంట పై రోడ్డు సమస్యను తెలుసుకున్నారు. స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డితో కలిసి చిరు ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం నాగోల్ రాక్ టౌన్ పార్క్ లో మార్నింగ్ వాకర్స్ తో కలిసి నడిచారు. వారితో సమావేశమై మాట్లాడారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన సమావేశంలో ఎంపీ ఈటల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ విశ్వనగరమని హైటెక్ సిటీని చూపుతూ అభివృద్ధి సాధించామని గొప్పలు చెబుతుందే తప్ప నగర శివారు ప్రాంతాల కాలనీల్లో కూడా మౌలిక వసతులైన రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. హైదరాబాద్ శివారులో కొత్తగా విస్తరించిన కాలనీల్లో గానీ, బస్తీలల్లో గానీ సమస్యలు చూస్తే గుండె తరుక్కుపోతుందన్నారు. రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి వ్యవస్థ లేకపోవడంతో కాలనీల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వర్షాకాలంలో వరదలకు ఇళ్లు మునిగిపోతున్నాయి తప్ప వరదలను తరలించేందుకు సరైన స్ట్రామ్ వాటర్ డ్రైన్లు ఏర్పాటు చేయడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో హయత్ నగర్, మనసురాబాద్, నాగోల్ డివిజన్లల్లో సరైన డ్రైనేజీ, రోడ్లు, స్ట్రామ్ వాటర్ డ్రైన్ లేకపోవడంతో సమస్యలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. నగర శివారు కాలనీలు, బస్తీల్లో కూడా మౌలిక వసతులు కల్పించాలని

మిగతా 2లో

## బోనాలు చెక్కుల పంపిణీ

తెలంగాణ పండుగను ఉత్సాహంగా జరుపుకోవాలని పద్మారావు గౌడ్ ఆకాంక్ష



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన 212 దేవాలయాలకు బోనాలు వేడుకల నిర్వహణకు ఆర్థిక సహాయ నిధుల చెక్కులను సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ శనివారం పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వంఏ నరేందర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్‌లు సామల హేమ, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, రాసురి సునీత రమేష్, కంది శైలజ, దేవాదాయ శాఖ డిప్యూటీ కమీషనర్‌లు రామకృష్ణ, వినోద్ కుమార్, అధికారులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో సీతాఫలమండిలోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో పద్మారావు గౌడ్ ఈ చెక్కులను పంపిణీ చేశారు. తెలంగాణ ప్రజలకు ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ బోనాలు శుభాకాంక్షలు తెలిపారు. సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో 212 దేవాలయాలకు రూ. కోటి 12 లక్షల మేరకు నిధుల చెక్కులను ఈ సందర్భంగా అందించారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని
# ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాం

యూజీడీ,మంచినీటి పైప్ లైన్ పనులకు కార్పొరేటర్లు, అధికారులతో ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, ప్రతి డివిజన్‌లో అవసరమైన అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నామని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్,మియాపూర్,హఫీజ్పేట్ డివిజన్ ల పరిధిలోని పలు కాలనీలలో ఆయా డివిజన్ ల కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి,ఉప్పలపాటి శ్రీకాంత్,పూజిత జగదీశ్వర్ గౌడ్,జగదీశ్వర్ గౌడ్,జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ రూ.2 కోట్ల 15 లక్షల 50 వేల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజీ పనులకు,మంచి నీటి పైపులైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.చందానగర్ డివిజన్ పరిధిలో వేముకుంట,ఇందిరానగర్,సురక్ష ఎనక్లేవ్, శంకర్ నగర్,హుడా ఫేస్ 2, పిఎ నగర్ కాలనీలలో రూ.1 ఒక కోటి 5 లక్షల రూపాయలతో, మియాపూర్ డివిజన్ పరిధిలోని నాగార్జున ఎనక్లేవ్ కాలనీలో రూ. 50 లక్షల రూపాయలతో, హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని నందిని నగర్, సాయి నగర్ కాలనీలలో రూ. 60 లక్షల 50 వేల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అన్ని డివిజన్లలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ.. కాలనీలను అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు.సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని, అభివృద్ధి పనులకు నిధులు కొరత లేకుండా ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి బస్తీ, కాలనీల్లో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి మంచినీరు, భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్, రోడ్లు, కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చే దిశగా పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే గాంధీ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారుల డిజిఎం నారాయణ, మేనేజర్లు సునీత, శిరీష మరియు నాయకులు కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యువత మానసిక ఉత్తేజానికి
# వ్యాయామం అవసరం

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, మేజర్ న్యూస్ : ఎప్పుడు చదువులతో కుస్తీ పడే యువత మానసిక పునరుత్తేజానికి వ్యాయామం అవసరం అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. శనివారం నాగోల్ డివిజన్ పరిధిలోని సౌత్ ఎండ్ పార్క్ కాలనీలో నూతనంగా నెలకొల్పిన, ఓపెన్ జిమ్ ను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రారంభించిన కార్యక్రమంలో, నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిరోజూ క్రమం తప్పకుండా రోజుకు కనీసం అరగంట వ్యాయామం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి కాలనీ అధ్యక్ష ,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌ను అభివృద్ధిలో
# అగ్రగామిగా నిలుపుతా

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్: అభివృద్ధిలో ఉప్పల్ నియో జకవర్గాన్ని అగ్రగామిగా నిలుపుతానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం ఆయన మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ తో కలిసి కృష్ణనగర్ రోడ్ నెంబర్ 5 కెలో రూ 14 లక్షల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను, అదే విధంగా తిరుమలనగర్ కాలనీలో సీసీ కెమెరాలను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డివిజన్ అభివృద్ధి

మిగతా 2లో

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఆమోదంతో కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

## కాంగ్రెస్ అగ్రనేతల చిత్రపటానికి... పాలాభిషేకం




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని రాష్ట్ర క్యాబినెట్ ప్రకటించడం పట్ల శనివారం మల్కాజిగిరి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చిత్ర పటా నికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లా డుతూ..బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం తీసు కున్న నిర్ణయం దేశ భవిష్యత్ రాజకీయాలకు దిక్సూచిగా మారిం దన్నారు. రాష్ట్రాన్ని రోల్ మోడల్ గా తీర్చి దిద్దుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఈ ప్రతిష్టాత్మకమైన బిల్లుకు మద్దతు తెలిపిన రాష్ట్ర కేబినెట్ కు కృతజ్ఞతలు తెలిపారు. బీసీల కు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రె స్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రేవంత్ రెడ్డి బీసీ వర్గాలకు ఇచ్చిన హామీని చేతల్లో నిజం చేసి చూపించారని కొనియాడారు. ఏడాది పాలనలోనే అరు గ్యారెంటీ హామీలను విజయవంతంగా అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పని తీరు పట్ల అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థ లు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించడం ఖాయ మని వారు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయకులు బి కె శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు సత్యమూర్తి, ప్రవీణ్, పోతుల వినోద్ యాదవ్, సంపత్ గౌడ్ మహి ళా నాయకురాలు ఆశ, రోజారమణి, సోమ య్య, రాము,రామకృష్ణ, మోయిన్, రత్న భూషణ్ తదితరులు పాల్గొన్నారు

# రాంచంద్రరావు నాయకత్వంలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం : అనిపెద్ది సాయిబాబు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : బీజేపీ తెలం గాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడు ఎన్.రాంచంద్రరావు నాయకత్వంలో రాష్ట్రంలో అధి కారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ మౌలాలి డివిజన్ మాజీ అధ్యక్షుడు అనిపెద్ది సాయిబాబు ధీమా వ్యక్తం చేశారు. ఈ మేర కు శనివారం ఆయన, రాంచందర్ రావుని కలుసుకుని పూలబొకే, శాలువాతో సన్మానిం చి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా అనిపెద్ది సాయిబాబు మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్సీగా, మల్కాజిగిరి ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థిగా పోటీ చేసి వివిధ పదవులు ద్వారా ఎనలేని సేవలందించిన ఎన్.రాంచం దర్ రావు మనందరికీ సుపరిచితుడు అన్నా రు. విద్యావంతుడు, సీనియర్ అడ్వకేట్, విద్యాభ్యాసం నుంచి ఆర్ ఎస్ఎస్ భావజా లంతో పెరిగి, బిజెపి పార్టీలో కింది స్థాయి నుంచి ఎదిగి, నేడు కీలకమైన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడుగా రామచంద్రరావు బాధ్య తలను స్వీకరించడం తమందరికి సంతోషం గా ఉందన్నారు. ఆయనకి మౌలాలి డివిజన్ భారతీయ జనతా పార్టీ తరపున హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రధాని నరేం ద్ర మోడీ పాలనలో దేశంలో అమలు జరుగు తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ఏ ఎన్నిక వచ్చినా బీజేపీని ఆదరించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు నాయకత్వంలో తెలంగాణలో బిజెపి అధికారం చేపట్టటం తథ్యమని సాయిబాబు జోస్యం చెప్పారు. తెలంగాణ లో బీజేపీ అధికారంలోకి తీసుకు ని రావడానికి కమల రథసారధి రామచంద్ర రావు నాయకత్వంలో ఆయన ఆదేశాల మేర కు తామంతా మరింత క్రియాశీలకంగా, ఉత్సాహంగా పని చేస్తామని అనిపెద్ది సాయిబాబు స్పష్టం చేశారు.

# డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి : అసోసియేషన్ సభ్యుల డిమాండ్

సోమాజిగూడ/మేజర్ న్యూస్: రాష్ట్రంలోని ఎనిమిది యూనివర్సిటీల పరిధిలో పనిచేస్తున్న 1,940 మంది డిగ్రీ గెస్ట్ లెక్చరర్లను వెంటనే రెన్యువల్ చేయాలని, వారి సమస్యలకు పరిష్కారం చూపాలని డిగ్రీ గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వం ముందు డిమాండ్ చేసింది.సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొర్ర ఈశ్వర్ లాల్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని 149 డిగ్రీ కళాశాలల్లో తొంభై శాతం వరకు బోధన గెస్ట్ లెక్చరర్లపైనే ఆధారపడి ఉందని, అయితే గత ఏడాది పనిచేసిన వారికి ఇప్పటి వరకు సేవా విస్తరణ (రెన్యువల్) కల్పించకపోవడం వల్ల కళాశాలల్లో పాఠాలు నిలిచిపోయాయని, విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యా వ్యవస్థను కాపాడాలంటే తక్షణమే గెస్ట్ లెక్చరర్లను రీన్యువల్ చేసి విధుల్లో కొనసాగించాలని, త్రీమెన్ కమిటీ ఆధ్వర్యంలో డెమో తీసుకునే విధానాన్ని రద్దు చేయాలని, అలాగే ప్రస్తుతం అమలులో ఉన్న గంటల పద్ధతిని తొలగించి కన్సాలిడేటెడ్ జీతం విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ




సమావేశంలో అసోసియేషన్ నాయకులు పి. వెంకటేశ్వర్లు, నరేందర్, అశోక్, గోపాల్, ఎస్. రాజు, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు. వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, డిగ్రీ విద్యార్థుల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకుని తమ డిమాండ్లపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు."విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలంటే గెస్ట్ లెక్చరర్లను తిరిగి విధుల్లోకి తీసుకోవడం ఎంతైనా అవసరం," అని వారు సందర్బంగా స్పష్టం చేశారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు హర్షణీయం : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆశయ సాధనలో భాగంగా రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఈ సందర్బంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ అధ్యక్షులు గువ్వా రవి ముదిరాజ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సరెడ్డి భూపతి రెడ్డిల ఆదేశాల మేరకు శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ త్రీ మంకీస్ చౌరస్తాలో ఓబీసీ సెల్ కన్వీనర్ షేక్ బిక్కన్ షా ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప - ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ల చిత్రపటానికి పాలాభిషేక చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కుమార్ యాదవ్,చిట్ల దివాకర్, ఏను గుల మధుసూదన్ రెడ్డి, ఇంద్రజిత్, జీవన్ రెడ్డి, వీరబాబు, లోకనాథ్, ఏవి రెడ్డి, నారాయణరెడ్డి, బల్వంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఏలూరు సత్య (నాని), బండ్ల విజయ్ కుమార్, సురేందర్ యాదవ్ , వరగాని వాసు, రఫత్, శ్రీశైలం యాదవ్, వీరబాబు, బాలకృష్ణ, నరసింహారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ ,ల్, లక్ష్మణ్, గూడూరు మురళి, ప్రభాకర్ రెడ్డి, పితాని శ్రీనివాసరావు, సాయిరాజ్, శ్రీనివాస్ గౌడ్, షకీల్, హర్యానాయక్, రామ్ చందర్ నాయక్, ప్రవీణ్, మల్లికార్జున్, పాల శ్రీను, మేడ శ్రీనివాస్, రమేష్, నాగరాజ్, తులసీదాస్, ప్రశాంత్ రెడ్డి, ఆదిరెడ్డి, రవీందర్, చిరంజీవి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎంపీ ఈటల పర్యటన

**మొదటి పేజి తరువాయి :** ప్రభుత్వాన్ని కోరుతున్నానని చెప్పారు. లక్షలాది మంది నివాసముంటున్న దాదాపు 30 కాలనీల ప్రజలు రాకపోకలు సాగిస్తున్న ప్రధాన రోడ్డులో కూడా కనీసం రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయలేదన్నార, హయత్ నగర్ కుమ్మరికుంట మధ్య ఉన్న 80 నుండి 100 పీట్ల ముఖ్యమైన రోడ్డును పునరుద్ధరించేందుకు దాదాపు రూ.6 కోట్లతో త్వరలోనే నిర్మాణ పనులు చేయిస్తానని హామీనిచ్చారు. హయత్ నగర్ డివిజన్లో కూడా ప్రధానమైన డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. నిర్మాణ పనులకు ప్రతిపాదనలు సిద్ధం కామని, మంజూరు అనంతరం పనులు ప్రారంభిస్తామని స్పష్టంచేశారు. ఆయా కార్యక్రమాల్లో బిజెపి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు సామ రంగా రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, ఎల్. బి. నగర్ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప, నల్లగొండ గద్దర్, నాగోల్ డివిజన్ కార్పొరేటర్ అరుణసుందర్ యాదవ్, హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్,మరియు స్థానిక నాయకులు, ఆయా కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా

**మొదటి పేజి తరువాయి :** విషయం లో అవసరమైన సహకారం అందిస్తూ, ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఉప్పల్ నియోజ కవర్గం అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కాలనీవాసులను వారి సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. డివిజన్ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లా డుతూ...ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబా టులో ఉంటూ సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానని తెలిపారు. అలాగే డివిజన్ అభివృద్ధి విషయం లో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యేకు కార్పొరేటర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ వెంకట్ రెడ్డి, సిఐ భాస్కర్ రెడ్డి, కాలనీ అధ్యక్షు లు మల్లారెడ్డి, మల్లేష్ గౌడ్, బాలయ్య గౌడ్, రాజు, రామ కృష్ణ,చారి, అంజయ్య గౌడ్, ఉల్లెం బాలరాజు, దేవేందర్ కుమార్, నిసార్ అహ్మద్ గోరి మరియు కాలనీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం

## : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కులం, మతం, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం ఎన్ఎంసి క్రైస్తవులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని క్రైస్తవులందరికీ సమాధుల తోట, కమ్యూనిటీ హాల్, ప్రభుత్వం అందజేసే అన్ని పథకములు వినియోగించుకునే అవకాశం తమకు కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాలని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనారిటీ రాష్ట్ర నాయకులు రవికుమార్, ఏలూరి సత్య (నాని), రాంచందర్ నాయక్, పాస్టర్ దయానిది, పాస్టర్ పరిశుద్ధ రావు, సాలెం రాజ్, పాస్టర్ జోనాత, జీవి రావు, పాస్టర్ మురళి నాయక్, పాస్టర్ సత్యరాజు, పాస్టర్ జాషువా, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ పరిశీలన

## అరుల్లైన వారందరికి కార్డు అందజేస్తున్నాం - సీఎన్.రెడ్డి



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణలో ఏర్పాడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతీ కుటుంబానికి రేషన్ కార్డు అందజేయడంలో భాగంగా చర్యలను ముమ్మరం చేసిందని స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి స్పష్టం చేశారు. డివిజన్ పరిధిలోని సంజయ్‌నగర్‌లో జరుగుతున్న రేషన్ కార్డు వెరిఫికేషన్ ప్రక్రియను సంబంధిత శాఖ అధికారలుతో కలిసి సీఎన్.రెడ్డి శనివారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 10 యేండ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా ప్రజలను మోసం చేసింది.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడ్డ సంవత్సరంలో పెద్ద సంఖ్యలో కార్డులు అందజేయం, లేని వారికి దరకాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించడం జరుగుతుంది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న కృషిని తెలియజేస్తుందని సీఎన్.రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై శాక అధికారులు, కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# ప్రముఖ సంఘ సేవకుడు ఠాకూర్ జగత్‌సింగ్ పహిల్వాన్ ఆకస్మిక మృతి

## భారీగా తరలివచ్చిన అభిమానులు-ఆత్మీయులు-వివిధ పార్టీల నేతలు-బస్తీ-కుల సంఘాల ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃకార్వాన్ ప్రాంతానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు,శ్రీమహంకాళి దేవాలయ కమిటీ చైర్మన్,ఆర్యసమాజ్‌లోని శ్రీవిశ్వాంజనేయ భక్త సమాజం టెంపుల్ ట్రస్ట్ చైర్మన్ , దానగుణశీలి, స్నేహాభిలాషి ఠాకూర్ జగత్‌సింగ్ పహిల్వాన్ (65) శనివారం ఉదయం 7.00 గంటల ప్రాంతంలో బంజారహిల్స్‌లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. జగత్‌సింగ్ పహిల్వాన్ మరణవార్తను విన్న వెంటనే శనివారం ఉదయం నుంచి కార్వాన్‌లోని ఆయన స్వగృహానికి పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు,కుల,బస్తీ సంఘాల,వివిధ పార్టీల నేతలు,అభిమానులు, పహిల్వాన్లు, ప్రజాప్రతినిధులు తరలివచ్చి,ఆయన మృతదేహంమీద పుష్పగుచ్ఛం ఉంచి,ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులు,బంధువు మిత్రులు,అభిమానులు,ఆత్మీయులు విషాద ఛాయకు గురిఅయ్యారు. జగత్‌సింగ్ పహిల్వాన్ మరణించినట్లు వార్త తెలియడంతో,ఒక్కసారిగా జంట నగరంనుంచేగాక గ్రేటర్ హైదరాబాద్, తెలంగాణ, ఆంద్రప్రదేశ్, కర్ణాటక, మహరాష్ట్రలోని పలు ప్రాంతాలనుంచికూడ ఆయన అభిమానులు, బంధు, మితులు,బస్తీ,కుల సంఘాలు, మల్లయోధులు, వివిధ పార్టీల కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, వ్యాపార సంఘాల ప్రతినిధులు భారీగా తరలివచ్చి, ఆయన మృతదేహానికి ఘనంగా నివాళులు అర్పించారు. జగత్‌సింగ్ పహిల్వాన్‌కు భార్య, ఇద్దరు కొడుకులు,ఇద్దరు కూతుళ్ళు ఉన్నారు. కొడుకులకు,కూతుళ్ళకు పెళ్ళిలు అయ్యాయి. ఆదివారం రాంసింగ్‌పురాలోని గణేష్ ఘాట్‌లో జగత్‌సింగ్ పహిల్వాన్ పార్థివ దేహానికి అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబీకులు తెలిపారు. ఠాకూర్ జగత్‌సింగ్ పహిల్వాన్ జూన్ నెల 23వ తేదిన అనారోగ్యంతో బాధపడుతూ బంజారహిల్స్‌లోని అపోలో ఆసుపత్రిలో చేరారు. గత వారం రోజులనుంచి ఆయన ఆరోగ్యం మరింత క్షిణించిపోయి,ఆకస్మాత్తుగా శనివారం ఉదయం ఆసుపత్రిలోనే తుదిశ్వాస విడిచారు. జగత్‌సింగ్ పహిల్వాన్ మృతికి పలువురు నివాళులు అర్పించి,ఆయన కుటుంబీకులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఠాకూర్ జగత్‌సింగ్ పహిల్వాన్ ప్రారంభంలో కుస్తీలో ఎంతో రాటుతేలిన మల్ల యోధుడు కావడంతో,ఆయన పలు కుస్తీ పోటీల్లో పాల్గొని ఎన్నో అవార్డులనుసైతం కైవసం చేసుకున్నారు. కార్వాన్‌ను మల్లయోధులకు నిలయంగా మార్చిన ఘనతకూడ ఠాకూర్ జగత్‌సింగ్‌కే దక్కిందని స్థానికులు తెలిపారు. జగత్‌సింగ్ పహిల్వాన్ మరణవార్త తెలియడంతో,కార్వాన్ పరిసరాల ప్రాంతాల ప్రజలు,స్థానిక వ్యాపారులు,ఆయన అభిమానులు, ఆత్మీయులు, బంధు,మిత్రులు ఈ సందర్భంగా జగత్‌సింగ్ పహిల్వాన్‌కు అత్యంత మిత్రులు అయిన సీమల జ్ఞానేశ్వర్ పహిల్వాన్,ఆశోక్‌కుమార్,సంతోష్,వాసం కుమార్, మహేందర్‌సింగ్, ఠాకూర్,పెద్ద రమేష్, శంకర్, వెంకట్ రాములుగౌడ్,కాంగ్రెస్ పార్టీ నేత బి. జ్ఞానేశ్వర్ ముదిరాజ్,సురేందర్‌రెడ్డి,బి. రాజేశ్వర్‌రావు తదితరులు మాట్లాడుతూ ఠాకూర్ జగత్‌సింగ్ పహిల్వాన్ సామాజీక సేవా కార్యక్రమాలు, అధ్యాత్మిక,ధార్మిక,క్రీడల,స్వచ్ఛంధ సంస్థల కార్యక్రమాలకు తనవంతు సహాయ,సహకారాలు అందించడంలో ఏప్పటికి ముందుండేవారన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆడ బిడ్డల పెళ్ళిలకు తనవంతు ఉడుతా భక్తి విరాళాలు,ఆర్థిక సహాయం అందించి,అన్నివర్గాల ప్రజల హృదయాల్లో చెదర ని ముద్రను సంపాదించుకున్నారని వారు శ్లాఘించారు. ఆయన ఇంటికి ఏవ్వరైనా ఆర్థిక సహాయంకోసం వెళ్ళితే, ఏమాత్రం వారిని ఖాళీ చేతులతో పంపకుండ కొంత మేరకు డబ్బులను అందజేయడం ఆయన దాన గుణానికి తగిన నిదర్శనమన్నారు. దానాల్లో ఆయన ఏప్పటికి భోళా శంకరుడుగా ఉంటాడని,అందుకే ఆయనను పుణ్యాత్ముడుగా,దానాత్ముడుగా,ఆపదలో ఆదుకునే ఆపద్భంధువుగా పిలుస్తుంటారని వారు గుర్తుచేశారు. ఆయన మరణవార్త పేద,మధ్య తరగతి వర్గాలకు ఎంతో తీరని నష్టానికి గురిచేసిందని,ఆయన ఆత్మకు శాంతిచేకూర్చాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు వారు చెప్పారు.

# సీతాఫలమండి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో బోనాల పండుగ నిర్వహణకు చెక్కుల పంపిణీ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బోనాల పండుగను పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం కింద సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని 212 దేవాలయాలకు రూ.కోటి 12 లక్షల రూపాయలను ప్రభుత్వం చెక్కుల రూపంలో అందజేసింది. ఈ మేరకు శనివారం సీతాఫలమండిలోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ సలహాదారుడు కేం నరేందర్ రెడ్డి, కంటెసైడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ దేవాదాయ శాఖ డిప్యూటీ కమీషనర్ రామకృష్ణలతో బోనాల ఉత్సవాల సందర్భంగా దేవాలయాల నిర్వాహకులకు పండుగ నిర్వహణ నిమిత్తం చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ బోనాల ఉత్సవాలను ప్రజలు ఘనంగా జరుపుకోవాలన్న ఆలోచనతో దేవాదాయ శాఖ పరిధిలో దేవాలయాలే కాకుండా ప్రైవేట్ దేవాలయాలకు తెలంగాణ ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


**TENDER NOTICE**

TELUGU CINE WORKERS CO-OPERATIVE HOUSING SOCIETY LIMITED Regd.No.TBC-608,invites “**EXPRESSION OF INTEREST**” for construction of Chitrapuri Cultural Centre, with 3 Basements for parking and with G+5 upper building at Dr.M. Prabahakara Reddy Chitrapuri Colony, ManikondaJagir (Post), Gandipet (M), Hyderabad - 500 104 in around 4000 Sq.Yards plot area beside to HIG Down.

Interested parties can obtain **“Application form Set”** from the Society office at Chitrapuri Colony on all working days from 10.30 AM to 5.00 PM by submitting Demand Draft for Rs.20,000/- (non- refundable) for each application in favour of **“CHITRAPURI CULTURAL CENTRE”** payable at Hyderabad.

Sale of application from 14-07-2025 to 22-07-2025 on all working days from 10.30 AM to 5.00 PM.

Last date for submission of application is up to 05-08-2025 at 3.00 PM.

Opening of application Bids on 05-Aug-2025 at 4.00 PM.

Contact Cell.No.: **9381970297**
Email: **Chitrapuricolony@gmail.com**

Sd/- **(P. Satyanarayana Dora)**
Secretary (CPCC)

**Date: 12.07.2025**


# క్షేత్ర స్థాయిలో నిర్మాణాన్ని బలోపేతం చేసుకొని భవిష్యత్ పోరాటాలకు సిద్ధం అవుదాం

▶▶ పీడిత వర్గాల విముక్తి కోసం దేశ వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతాం ▶▶ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ మధురానగర్ లోని జీహెచ్ఎంసి కమ్యూనిటీ హాల్‌లో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల జిల్లా ఇంచార్జి, కో ఇంచార్జి ల సమావేశం ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డా. మున్నంగి నాగరాజు మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ ఎన్నో కష్టాలు, నష్టాలు, ఒడిదుడుకులు ఎదుర్కొని అనేక అడ్డంకులు అధిగమించి అంతిమంగా ఎస్సీ వర్గీకరణను సాధించి విజయాన్ని అందుకున్నామని అన్నారు. మాదిగలు అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధిని సాధించుకోవడానికి ఇకపై ఉద్యమాన్ని ముందుకు నడపాల్సిన అవసరం ఉందని అన్నారు. అందుకోసం ఎమ్మార్పీఎస్ ఉద్యమ నిర్మాణాన్ని అన్ని గ్రామాల్లో బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. జాతికోసం, సమాజం కోసం చదువుకుంటున్న మాదిగ విద్యార్థులు, యువకులు ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం వికలాంగులతో పాటు అన్ని రకాల చేయూత పెన్షన్లు పెంచాలని జరుగుతున్న పోరాటాన్ని క్షేత్రస్థాయిలో ఉద్రుతం చేయాలని పిలుపునిచ్చారు. బలమైన ఉద్యమ నిర్మాణంతో సామాజిక అసమానతల నిర్మూలన కోసం, పీడిత వర్గాల విముక్తి కోసం దేశ వ్యాప్తంగా పోరాటం చేపడతామని అన్నారు.




# దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన సంజయ్ కుమార్ శ్రీవాస్తవ



హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఇండియన్ రైల్వే మేనేజ్‌మెంట్ సర్వీస్ (ఐ.ఆర్.ఎం.ఎస్ )కు చెందిన సంజయ్ కుమార్ శ్రీవాస్తవ దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించారు. వారు 1988 బ్యాచ్ ఇండియన్ రైల్వే ఇంజనీరింగ్ సర్వీస్ (ఐ.ఆర్.ఎస్.ఈ) కు చెందినవారు. ఈ పదవికి పూర్వం ఆయన సెంట్రల్ ఆర్గనైజేషన్ ఆఫ్ రైల్వే ఎలక్ట్రిఫికేషన్ (సి.ఓ.ఆ.ఈ ) జనరల్ మేనేజర్‌గా పనిచేశారు .సివిల్ ఇంజనీరింగ్‌కు సంబంధించిన వివిధ సాంకేతిక పురోగతులు, విధానాలను అమలు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఆర్.డి.ఎస్.ఓ, ఆర్.ఐ.టి.ఈ.ఎస్, రైల్వే బోర్డులో విశిష్టమైన కెరీర్‌తో, ఆయన రైల్వే మౌలిక సదుపాయాలు, మెట్రో ప్రాజెక్టులు, అధునాతన రైలు సాంకేతికతల అభివృద్ధికి గణనీయంగా దోహదపడుతూ తన నాయకత్వ పటిష్ట లక్షణాలను సుస్థిరం చేసుకున్నారు.ఆర్.డి.ఎస్.ఓలో రైలు సాంకేతికతలో నూతన ఆవిష్కరణలు: శ్రీవాస్తవ ఆర్.డి.ఎస్.ఓలో ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఇన్ఫ్రా-1)గా పనిచేశారు. వారి పదవీకాలంలో, 60 కిలోల R350HT గ్రేడ్ పట్టాలు, తొమ్మిది ప్రోబ్‌లు, బి -స్కాన్ సౌకర్యాలతో కూడిన ఎస్.ఆర్.టి /డి. ఆర్.టి, ఫ్లాష్ బట్ జాయింట్‌ల కోసం ఫేజ్డ్ అర్రే యూ.ఎస్.ఎఫ్.డి వంటి అధునాతన రైలు సాంకేతికతలను అభివృద్ధి చేయడంలో ఆయన ఎంతగానో దోహదపడ్డారు. ఎం&సి డైరెక్టరేట్, భిలాయ్ స్టీల్ ప్లాంట్‌తో వారి అనుబందం, సహకారం ఎంతో కీలకమైనవి.కీలక పదవులలో విస్తృత అనుభవం: తొలుతగా శ్రీవాస్తవ వల్సాద్‌లో అసిస్టెంట్ ఇంజనీర్‌గా తన కెరీర్‌ను ప్రారంభించి, తరువాత ముంబై, వడోదరలో డివిజనల్ ట్రాక్ ఇంజనీర్, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ వంటి వివిధ కీలక పదవులను నిర్వహించారు. (ఆర్.ఐ.టి.ఈ.ఎస్) రైట్స్ లో జనరల్ మేనేజర్ (అర్బన్ ట్రాన్స్‌పోర్ట్)గా ఆయన పదవీకాలంలో కోల్‌కతా, కొచ్చి, నాగ్‌పూర్ మెట్రోలతో సహా మెట్రో ప్రాజెక్టులకు ప్రణాళిక, డిజైన్, టెండరింగ్ ప్రక్రియలలో వారు అపారమైన కృషి చేశారు. విద్యా, వృత్తిపరమైన విజయాలు: ఐఐటీ రూర్కీ, ఐఐటీ ఢిల్లీ పూర్వ విద్యార్థి అయిన శ్రీవాస్తవ, అమెరికాలోని మేరీల్యాండ్ విశ్వవిద్యాలయం నుండి ఎంబీఏ పట్టాను పొందారు. బికనీర్‌లో డివిజనల్ రైల్వే మేనేజర్‌గా పదవీతో సహా భారతీయ రైల్వేలలో విస్తృతమైన పాత్రలతో , ఆయనకు ఇంజనీరింగ్, ప్రాజెక్ట్ నిర్వహణ, సాధారణ పరిపాలనపై లోతైన అవగాహన ఉంది.దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా సంజయ్ కుమార్ శ్రీవాస్తవ నియామకం రైల్వే ఇంజనీరింగ్, మెట్రో అభివృద్ధి, పరిపాలనా నాయకత్వంలో ఆయనకున్న విస్తృత నైపుణ్యాన్ని నొక్కి చెబుతుంది. సాంకేతిక ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి దక్షిణ మధ్య రైల్వేను మరింత సామర్థ్యం విజయం వైపు నడిపిస్తుంది.


IN THE COURT OF THE HON'BLE ADDL.JUNIOR CIVIL JUDGE CUM VII ADDL.METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT, AT:HAYATHNAGAR
O.S.No. 447 OF 2025

BETWEEN:
1. Bandari Sathaiah S/o.Late Bandari Babaiah aged about 71 years, 0cc: Agriculture, 2. Bandari Venkatesh S/o.Bandari Sathaiah aged about 36 years, 0cc: Agriculture, 3. Bandari Ramesh S/o. Bandari Sathaiah aged about 32 years, 0cc: Agriculture,
All are R/o.H.No.5-24, Koheda Village, Hayathnagar Mandal, presently Abdullapurmet Mandal, Ranga Reddy District. ... Plaintiffs
AND
1. The Tahsildar, Abdullapurmet Mandal, Ranga Reddy District.
2. All Concerned. ... Defendants

NOTICE

To
ALL CONCERNED
Take notice that the plaintiffs have filed the above suit for declaration to declare the plaintiffs are the legal heirs of late Bandari Kalamma who died on 10.01.2009 leaving behind the plaintiffs as her sole legal heirs and the suit stands posted to 24.07.2025. If any person or persons having any objections or claims, he/they may appear before the above Court on 24.07.2025 at about 10.30 am either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

(By order of the Court)
Sd/- M. Laxma Reddy,
Advocate
# 409, 4th Floor, L.P.T.Market,
L.B.Nagar,Hyderabad.
Cell: 9000751761, 9059913779.
Counsel for the Plaintiffs



IN THE COURT OF HON'BLE IXth JUNIOR CIVIL JUDGE AT CCC: HYDERABAD
O.S. No 2622 OF 2025
Between:
C. Laxmi and others ......Plaintiffs
And
Tahsildar/MRO and another ......Defendants
To,
All Concern,

Take notice that the above named plaintifffiled suit for declaration of legal heir of Late Ram Kumarif anybody has any objection you are hereby directed to appear before the Hon'ble Court on 24-07-2025 at 10:30 A.M. either by person or through your Pleader otherwise matter will be decided in your absence. Hence this notice.

By order of the Court
NIKHIL KUMAR BIDLA,
Advocate, Hyderabad.
Ph:7207700746

# కూకట్‌పల్లి కాపు సంఘం అధ్యక్షునిగా పి.ఎస్.ఆర్.కే భగవాన్

- ఎమ్మెల్యే కృష్ణారావును కలిసి మద్దతు కోరిన నూతన అధ్యక్షుడు పి.ఎస్.ఆర్.కె భగవాన్
- పి.ఎస్.ఆర్.కే భగవాన్‌ను పొగడ్తలతో ముంచెత్తిన ఎమ్మెల్యే



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: కూకట్ పల్లి కాపు సంఘం (640 /20 25) అధ్యక్షులుగా పి.ఎస్.ఆర్.కే. భగవాన్ నియమితులయ్యారు. శనివారం కార్యవర్గ సభ్యులలతో పాటు కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి కాపు సంఘం అభివృద్ధికి సహకరించాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్ పల్లి కాపు సంఘం నూతన అధ్యక్షుడు పి.ఎస్.ఆర్.కే భగవాన్ ను పొగడ్తలతో ముంచేత్తారు. కాపుల అభివృద్ధికి తప్పకుండా సహకరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కూకట్ పల్లి కాపు సంఘం సభ్యులు బొత్స రాజా, బి ఎం నాగ మల్లేశ్వరరావు, పీవీ సుభాష్, వలవల నాయుడు, మురళీధర్, నరేన్, కెవి సుబ్బారావు, రామారావు, ప్రవీణ్, బాలాజీ, వేణుగోపాల్, నందీశ్వర రావు, సాలాడి శంకర్ గణేష్ సత్తిబాబు చైతన్య నాయుడు, సుబ్రహ్మణ్యం, ప్రసాద్, వెంకట్, ఈశ్వర్, శేషు, రమేష్, తులసి, ఎన్ నాయుడు, బోనం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయత్ పరిషత్ అధ్యక్షునిగా ఎమ్‌ఏ జలీల్ ప్రమాణ స్వీకారం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ పంచాయత్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎం ఏ జలీల్ శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో అల్ ఇండియా పంచాయత్ పరిషత్ దక్షిణాది రాష్ట్రాల సమన్వయ కర్త వీస్ విజయ్ వర్మ పాకలపాటి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి జాతీయ కార్యదర్శి జన్ను రామచంద్రయ్య , ఆంధ్రప్రదేశ్ పంచాయత్ పరిషత్ అధ్యక్షులు ఎం చిదంబర రెడ్డి , బాలీవుడ్ నటి పూజా గంగూలీ ,మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ గంగాధర్ లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. వీస్ విజయ్ వర్మ పాకలపాటి మాట్లాడుతూ .. ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నికైన జలీల్ సారద్యంలో తెలంగాణ పంచాయత్ పరిషత్ కమిటీ గ్రామ స్వరాజ్య దిశగా కృషి చేయాలని అభిలాషించారు.రాబోయే సర్పంచ్ ఎన్నికలలో సమర్థులు గ్రామ సంక్షేమం కోరుకొనే విద్యాధికులు పోటీ చేసేలా కార్యాచరణ చేపట్టాలని చిదంబర రెడ్డి మరియు రామ చంద్రయ్య లు జలీల్ కి విజ్ఞప్తి చేశారు.ఎం ఏ జలీల్ మాట్లాడుతూ.. పంచాయతీరాజ్ చట్టం తూచా తప్పకుండా అమలయ్యేలా పోరాటం చేస్తామని,గ్రామ స్థాయినుండి కమిటీలు వేసి పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# జూలై 15న టీసీఈఐ ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025 గ్రాండ్ ఫినాలే

## రికార్డు స్థాయిలో నామినేషన్లు




హైదరాబాద్, జూలై 2025: తెలంగాణా చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ (టీసీఈఐ) 8వ సారి నిర్వహించే టీసీఈఐ ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025 గ్రాండ్ ఫినాలేను జూలై 15న ఉస్మాన్ సాగర్ రోడ్ లో గల సవాయ కన్వెన్షన్ లో నిర్వహించనుంది. ఈ ప్రతిష్టాత్మక వార్షిక కార్యక్రమం ఈవెంట్స్ పరిశ్రమలో ఉన్న అసాధారణ ప్రతిభ, వినూత్నత, అంకితభావాన్ని గుర్తించే వేడుకగా అవార్డుల ప్రధానోత్సవాన్ని నిర్వహిస్తోంది.టీసీఈఐ ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025, 8వ ఎడిషన్ అధికారిక పోస్టర్‌ను మాదాపూర్ లోని హైటెక్స్ లో ఎగ్జిబిషన్ సెంటర్ హాల్ 4 లో నిర్వహించిన కార్యక్రమంలో హైటెక్స్ బిజినెస్ హెడ్ శ్రీకాంత్, టీసీఈఐ అధ్యక్షుడు బాలరాం బాబు, జనరల్ సెక్రటరీ రవి బూరా, ట్రెజరర్ తౌఫిక్ ముహమ్మద్ ఖాన్, కన్వీనర్లు, కో–కన్వీనర్లు కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా టీసీఈఐ అధ్యక్షుడు బాలరాం బాబు, టీసీఈఐ ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025 కన్వీనర్ రమేష్ కె ముప్పన మీడియాతో మాట్లాడుతూ ఈ ఏడాది అవార్డ్స్‌కు 400కిపైగా నామినేషన్లు వచ్చినట్లు తెలిపారు. వీటిలో 'పెర్ల్ ఆఫ్ హైదరాబాద్' కేటగిరీలో 80కు పైగా విభాగాలు, 'జెమ్ ఆఫ్ ఇండియా' కేటగిరీలో 15 విభాగాలు ఉన్నాయి. ఇది భారత ఈవెంట్స్ రంగం ఎంత వేగంగా విస్తరిస్తోందో, ఎంత వైవిధ్యంతో ఎదుగుతోందో చాటుతుంది అని వారు పేర్కొన్నారు. అవార్డ్స్ ఎంపిక ప్రక్రియలో భాగంగా, జూలై 6, 2025న, హాల్ 4, హిటెక్స్ లో షోకేస్ ఈవెంట్ జరిగింది, ఇందులో అన్ని నామినీలు తమ ప్రవేశాలను గౌరవనీయమైన జ్యూరీ సభ్యుల ఎదుట ప్రదర్శించారని వివరించారు. ప్రెస్ కాన్ఫరెన్స్‌లో టీసీఈఐ ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025 కో–కన్వీనర్లు సుధాకర్ యరబాదీ, హరీష్ రెడ్డి, వందన రాజా (టైటిల్ స్పాన్సర్ %– ఐవంఅస్త్రఅ ఎఎ =ఖుయిఖు%), శుభంకర్ మహారథీ (Savaya Convention), నవీన్ కుమార్ (The Good Food Guys) ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# తిరుమల నగర్‌లో సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

### ఒక్కో సీసీ కెమెరా.. వంద మంది పోలీసులతో సమానం: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, మేజర్ న్యూస్ : ఒక్కో సీసీ కెమెరా వంద మంది పోలీసులు గస్తీతో సమానమని, నేరాలు జరిగినప్పుడు ఆగంతకుల ఆచూకీ కనుగొనడానికి సీసీ కెమెరాలు ఎంతో దోహదపడుతాయని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ పరిధిలోని తిరుమల నగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన,ఏసిపి వెంకట్ రెడ్డి, సీఐ భాస్కర్ రెడ్డి తో కలిసి సీసీ కెమెరాలను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...కాలనీలలో ఏదైనా నేరాలు జరిగిన సమయంలో అగంతకుల ఆచూకీ తెలుసుకోవడానికి పోలీసులకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని తెలిపారు. కావునా




కాలనీలలో విరివిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోని పోలీసులకు సహకరించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, గొల్లూరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## టోలిచౌకి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మెగా డ్రంక్ అండ్ డ్రైవ్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్ ఆదేశాలమేరకు ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ జోయల్ డేవీస్, ట్రాఫిక్ డి.సి.పి.–3 ఆర్.వేంకటేశ్వర్లుల సమక్షంలో అదనపు డి.సి.పి. రాందాస్ తేజావత్‌ల పర్యవేక్షణలో సౌత్–వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఏ.సి.పి. డి. ధనలక్ష్మి ఆధ్వర్యంలో టోలిచౌకి ట్రాఫిక్ పోలీసుల తరపున టోలిచౌకి చౌరస్తావద్ద మెగా డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ డి.సి.పి. ఆర్.వేంకటేశ్వర్లు, అదనపు డి.సి.పి. రాందాస్ తేజావత్‌లు మాట్లాడుతూ నగర ప్రజల క్షేమంకోసం ట్రాఫిక్ పోలీసులు ఇంతవరకు కేవలం రాత్రిపూటనే డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించేవారని,ఇకనుంచి పగలుసైతం డ్రంక్ అండ్ డ్రైవ్‌ను నిర్వహించి, ఆకస్మికంగా వాహనాలను తనిఖీ చేయడం జరుగుతుందని వారు చెప్పారు. మెగా డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమంలో నలుగురిమీద డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను,పలువురు మైనార్లమీదకూడ కేసులు నమోదు చేసినట్లు వారు తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో టోలిచౌకి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్,ఎస్.ఐ.లు,ట్రాఫిక్ పోలీసులు పోలీసులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్‌తో మర్యాద పూర్వకం కలియక చక్రిపురం కాలనీ నూతన కార్యవర్గానికి అభినందనలు



కాప్రా, మేజర్ న్యూస్:చక్రిపురం కాలనీ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గం శనివారం ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. బిజెపి సీనియర్ నాయకులు, కాలనీ పెద్దలు ఎం.లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన.ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని ఆయన సన్మానించి, అభినందించారు.ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు పాండుముది రాజ్, ప్రధాన కార్యదర్శి సోమసాని అశోక్, కాలనీ మాజీ అధ్యక్షులు మొగిలి రాఘవరెడ్డి, పి.సహదేవ్ గౌడ్, సంయుక్త కార్యదర్శి ఎర్రయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీ బ్రహ్మం, ఉప కోశాధికారి యాకయ్య, ఎం.వెంకటేష్ గుప్తా, ఎం. వినోద్, తన్నీరు వెంకటేష్, రవీందర్ గంగపుత్ర సంతోష్ గుప్తా, నాగరాజు, శ్రీనివాస్ (వెంకటేష్), బొల్లా శ్రీనివాస్ ముదిరాజ్,రాజు ముదిరాజ్, సిద్దు తదితరులు ఉన్నారు

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఆమోదం పట్ల హార్షం

### మల్లాపూర్‌లో కాంగ్రెస్ నాయకుల సంబురాలు



కాప్రా, మేజర్ న్యూస్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు కేబినెట్ ఆమోదం పట్ల శనివారంఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. మల్లాపూర్, నాచారం, మీర్పేట్ డివిజన్ నాయకులు మల్లాపూర్ లోని ఎలిఫెంట్ సర్కిల్ లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ నెరవేర్చిందని ఇది హర్షనీయమన్నారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్, మీర్పేట్,నాచారం డివిజన్ల కాంగ్రెస్ బీసీ నాయకులు, సీనియర్ నాయకులు, అధ్యక్షులు, మహిళా నాయకురాలు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యుఐ, ఎస్సీ ,ఎస్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజన, ఏకలవ్య మోడల్ స్కూల్స్‌లలో సీట్లను పెంచాలి

## ఆలిండియా ట్రైబల్ జేఏసీ డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గిరిజన గురుకులాలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో సీట్ల సంఖ్యను పెంచి దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి అడ్మిషన్ ఇవ్వాలని ఆలిండియా ట్రైబల్ జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో జేఏసీ చైర్మన్ రాథోడ్ రవీందర్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులను ఆదుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులకు కల్పించిన వసతులతో ఈ విద్యా సంవత్సరంలో విపరీతమైన డిమాండ్ పెరిగిందని అన్నారు. విద్యార్థుల కు నెలలు గడిచిన, సీటు దొరకక వారి విద్యా సంవత్సరం ప్రమాదంలో పడిందని ఆవేదన చెందారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కల్పించుకొని అప్లై చేసుకున్న ప్రతి విద్యార్థికి అడ్మిషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, కోఆర్డినేటర్ గోపి నాయక్, సభ్యులు శ్రీనివాసులు, భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బలమైన ఇన్సూరెన్స్ ప్రయాణాన్ని పరిచయం చేస్తున్న, లిబర్టీ జనరల్ ఇన్సూరెన్స్ లిమిటెడ్

## ఏజెంట్ ఫోకస్‌లో ఎస్. రవికుమార్

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: భారతదేశ ఇన్సూరెన్స్ రంగంలో దాదాపు రెండు దశాబ్దాల అనుభవాన్ని కలిగి ఉన్న ఎస్. రవికుమార్ తన ప్రయాణాన్ని స్థిరత,దీర్ఘకాలిక దృష్టికోణం, సంబంధాల ఆధారిత అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుకున్నారు.ఒక ఫ్రంట్ లైన్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ గా మొదలైన ఆయన ప్రయాణం, విజయవంతమైన వ్యాపారాన్ని నడుపే స్థాయికి చేరింది. ఇది భారత్‌లో ఇన్సూరెన్స్ మార్కెట్ ఎలా మారుతోంది అనే దానికి ఓ స్పష్టమైన ప్రతిబింబం.అనుభవంపై ఆధారపడ్డ కెరీర్: ఎస్. రవికుమార్ 2004లో ఐసీఐసిఐ లొంబార్డ్‌లో తన ప్రొఫెషనల్ ప్రయాణాన్ని ప్రారంభించారు. మొదట సేల్స్‌కు మాత్రమే పరిమితమైన పాత్ర త్వరగా లీడర్‌షిప్ బాధ్యతల వరకు విస్తరించింది. ఆయన బజాజ్ అలియన్స్, ఎచ్డిఎఫ్సి,ఎర్గో వంటి ప్రముఖ సంస్థల తో పనిచేసి, మోటార్ హెల్త్ ఇన్సూరెన్స్ రంగాలలో లోతైన అవగాహనను సంపాదించారు. పెద్ద టీం లను నిర్వహించారు,ప్రాంతీయ స్థాయిలో వ్యాపారాన్ని పర్యవేక్షించారు.అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎదిగిన నాటికి ఆయనకు రంగంపై సమగ్ర అవగాహన ఏర్పడింది. కానీ 2021లో ఆయన తన స్వంత మార్గాన్ని ఎంచుకోవాలనే తపనతో కార్పొరేట్ జీవితానికి గుడ్ బై చెప్పి, వ్యాపారంలోకి అడుగుపెట్టారు. "ఇది ఒక రిస్క్ అయినా, నేను తీసుకోవడానికి సిద్ధంగా ఉన్న రిస్క్," అని ఆయన గుర్తు చేస్తారు. "నా సొంతంగా ఒక స్థిరమైన వ్యాపారం ఏర్పాటు చేయవచ్చనే నమ్మకమే నన్ను ముందుకు నడిపింది."2022లో లైసెన్స్ పొందాక లిబర్టీ జనరల్ ఇన్స్ రెన్స్ మద్దతుతో ఆయన తన వ్యాపారానికి బలమైన పునాది వేసుకున్నారు. తొలి సంవత్సరంలో ?3.5 కోట్లతో మొదలుపెట్టి, ఈరోజు ?14 కోట్లకు చేరుకున్నారు. ఇప్పటి లక్ష్యం ?40 కోట్లు, తదుపరి దశలో ?100 కోట్లు ం ఇది ఆయన క్రమశిక్షణ, విజన్‌కు నిదర్శనం. సంబంధాల శక్తి: అయన విజయానికి ప్రధాన కారణం క్లయింట్లతో ఉన్న గాఢమైన సంబంధాలు. చాలా కార్పొరేట్ క్లయింట్లు రెండు దశాబ్దాలుగా ఆయనతోనే ఉన్నారు ఇది నమ్మకానికి గుర్తు.మీ ఉద్దేశం నిజాయితీగా ఉంటే, క్లయింట్లు మీతోనే ఉంటారం, పాలసీ లం



మారినా,ప్రీమియం పెరిగినా, ప్రతి క్లయింట్ ను దీర్ఘకాలిక దృష్టితో చూసాను. అదే నాకు విజయాన్ని తీసుకొచ్చిందని ఆయన చెప్పారు. లిబర్టీ జనరల్ ఇన్స్ రెన్స్ తో భాగస్వామ్యం 2021లో ఆయన అనుబంధం మొదలైంది. మొదట ఆయన కొంత జాగ్రత్తగా ఉన్నా, ముంబైలో మిస్ డాఫ్నీ తర్వాత హైదరాబాద్‌లో మిస్టర్ పరాగ్ వేద్‌తో జరిగిన సమావేశాల తరువాత కంపెనీకి ఉన్న స్పష్టమైన దిశ చూసి ఆయన నమ్మకాన్ని పొందారు.ఆ సమావేశాల తరువాత లిబర్టీ పెరుగుదలపై ఉన్న దృష్టిని చూడగలిగాను. భాగస్వామ్యం నా కెరీర్‌లో అత్యంత విలువైన నిర్ణయాల్లో ఒకటి," అని ఆయన గుర్తు చేశారు.

# సనత్ నగర్ పోలీసులకు మహిళా పూజారి ఫిర్యాదు




సనత్ నగర్,మేజర్ న్యూస్:సనత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బబ్బుగూడలో ఉన్న శ్రీ ఎల్లమ్మ, పోచమ్మ దేవాలయం వివాదంలో చిక్కుకుంది.బస్తీ పెద్దలు గుడిపై కన్నేసి,తమకు అనుకూలమైన వ్యక్తిని నియమించి ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని 1972 నుండి దేవతలకు పూజలు చేస్తున్న 66 ఏళ్ల మహిళా పూజారి కృష్ణవేణి ఆరోపించారు.గుడిలో జరుగుతున్న అవకతవకలను ప్రశ్నించినందుకు తనపై దౌర్జన్యం,వేధింపులకు పాల్పడుతున్నారని ఆమె శనివారం సనత్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**పూజారి కృష్ణవేణి ఆరోపణలు...** బాధిత మహిళా పూజారి కథనం ప్రకారం బబ్బుగూడలోని పోచమ్మ, ఎల్లమ్మ దేవస్థానంలో ఆమె ఐదు దశాబ్దాలకు పైగా పూజలు నిర్వహిస్తున్నారు.గత సంవత్సరం బోడ శ్రీను అనే వ్యక్తి బస్తీ అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత,అతను ఎప్పుడూ లేని విధంగా శివ అనే వ్యక్తిని గుడికి అధ్యక్షునిగా నియమించారు.ఆ తర్వాత శివ అనే వ్యక్తి బలవంతంగా తన వద్ద నుంచి గుడి తాళాలు లాక్కున్నారని మహిళా పూజారి ఆరోపించారు.హుండీ డబ్బులకు కూడా లెక్కలు చెప్పడం లేదని,ఇష్టారీతిన ఆ డబ్బులను వాడుకుంటున్నారని ఆమె ఆరోపించారు.జూలై 10న పెద్దల సమక్షంలో ఈ విషయంపై మాట్లాడగా, తననే పూజారిగా కొనసాగించాలని మిగిలిన బస్తీ పెద్దలు నిర్ణయించారని కృష్ణవేణి తెలిపారు. ఆ తర్వాత లక్ష్మి, సింధూతో పాటు మరికొందరు తన నివాసం వద్దకు వచ్చి బెదిరించడానికి ప్రయత్నించారని,అంతేకాకుండా పోలీసు వాహనం తమ ఇంటి ముందు నిలిపి బలవంతంగా ఎక్కించడానికి ప్రయత్నించారని ఆమె చెప్పారు.దీంతో తాను తీవ్ర భయభ్రాంతులకు గురయ్యానని కృష్ణవేణి వాపోయారు.వారి చర్యల వల్ల మానసిక వేదన పడుతున్నట్లు తెలియజేశారు.

**పోలీసులకు ఫిర్యాదు..** గుడి విషయంలో జరుగుతున్న అక్రమాలపై, తనను వేధిస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మహిళా పూజారి కృష్ణవేణి పోలీసులను కోరారు.దశాబ్దాలుగా దేవతలకు సేవ చేస్తున్న తనకు న్యాయం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.గుడి స్థాపన దగ్గర నుంచి నేటి వరకు తాము దేవతల సేవలోనే ఉన్నామని, తమ హక్కును కాలరాసే ప్రయత్నం చేయొద్దని వేడుకున్నారు.

## సూపర్‌బగ్స్‌తో జాగ్రత్తగా ఉండాలని ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ నిపుణురాలు హెచ్చరిక

బంజారాహిల్స్,మేజర్ న్యూస్:ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ కన్సల్టెంట్ మైక్రోబయాలజిస్ట్ డాక్టర్ సంచితా మిత్రా సూపర్‌బగ్స్‌తో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. బ్యాక్టీరియా, ఫంగస్, వైరస్‌లు, పరాన్నజీవుల వంటి సూక్ష్మజీవులు యాంటీబయోటిక్స్, యాంటీవైరల్స్, యాంటీఫంగల్స్‌కు నిరోధకత కలిగి, తీవ్ర అనారోగ్య సమస్యలకు దారితీస్తున్నాయన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, యాంటీబయోటిక్‌లకు నిరోధకత కలిగిన బ్యాక్టీరియా వల్ల మరణాలు హెచ్ఐవీ/ఎయిడ్స్, మలేరియా మరణాల కంటే ఎక్కువగా ఉన్నాయన్నారు. హాస్పిటల్స్‌లో యాంటీబయోటిక్స్ అధిక వినియోగం వల్ల సూపర్‌బగ్స్ ఏర్పడుతున్నాయని, వ్యవసాయం, పశు సంవర్ధక రంగాల్లోనూ ఔషధాల దుర్వినియోగం సమస్యను మరింత తీవ్రతరం చేస్తోందన్నారు. హాస్పిటల్ స్టీవార్డ్‌షిప్ కార్యక్రమాలు, సరైన వ్యర్థ నిర్వహణ, మైక్రోబయాలజీ పరీక్షల ద్వారా సూపర్‌బగ్స్‌ను నియంత్రించాలని డాక్టర్ మిత్రా సూచించారు.



Dr Sanchita Mitra
Consultant Microbiologist,
L V Prasad Eye Institute.

# రసాయన శాస్త్రంలో ప్రవీణ్ బొప్పీకి పీహెచ్‌డి



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి ఎన్.వీ.వీ.డీ. ప్రవీణ్ బొప్పీ డాక్టరేట్ కు అర్హత సాధించారు. ఆర్పీ – ఎచ్పిఎల్సి, ఎల్సి ఎమ్ఎస్, క్యూబిడి పద్ధతులను ఉపయోగించి అమిట్రిప్టిలైన్, హైడ్రాక్సీజైన్, డోరిపెనెం యొక్క ఫార్మాస్యూటికల్ మోతాదు రూపాల విశ్లేషణాత్మక ప్రొఫైల్ పై అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శరత్ బాబు హరిదాస్యం శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.ప్రవీణ్ ఔషధ సమ్మేళనాలు, మలినాలను గుర్తించడం, లెక్కించడం కోసం అధునాతన ద్రవ క్రోమోటో గ్రాఫిక్ పద్ధతులను అభివృద్ధి చేసి ధృవీకరించి నట్టు తెలియజేశారు.ఆర్పీ – ఎచ్పిఎల్సి, ఉపయోగించి అమిట్రిప్టిలైన్ హైడ్రోక్లోరైడ్ కోసం ఇంప్యూరిటీ ప్రొఫైలింగ్, అస్సే పద్ధతి అభివృద్ధి, డిజైన్ ఆఫ్ ఎక్స్ పెరిమెంట్స్, ఉపయోగించి క్వాలిటీ బై డిజైన్ విధానం ద్వారా డోరిపెనెమ్ లోని సేంద్రీయ మలినాలను లెక్కించినట్టు వివరించారు. ప్రవీణ్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం,పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కెమికల్‌లోడ్‌తో వస్తున్న వాహనంలో మంటలు





హయత్ నగర్, మేజర్ న్యూస్: కెమికల్ లోడుతో వస్తున్న ఆటోలో అకస్మాత్తుగా మంటలు చెలరేగిన ఘటన ఎల్బీనగర్ సీపీ క్యాంప్ ఆఫీస్ సమీపంలో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే.. ఎల్బీనగర్ సీపీ క్యాంపు ఆఫీస్ సమీపంలో నాగోల్ వైపు నుండి ఓ కెమికల్ లోడ్ తో వస్తున్న ఓ ఆటోలో ఆకస్మికంగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. మంటలు చెలరేగిన వెంటనే ఆటోలో ఉన్న డ్రైవర్ కిందకు దిగడంతో ప్రమాదం తప్పింది. మంటల దాటికి ఆటో పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సూర్య నగర్ కాలనీ నారాయణ స్కూల్లో పనిచేస్తున్న ఆయమ్మ లలిత భర్త లారీ డ్రైవర్ ఇటీవల ఆక్సిడెంట్ లో మృతి చెందాడు. దీంతో ముగ్గురు పిల్లలతో లలిత జీవితం నెట్టుకు రావాలంటే భారంగా మారింది. గమనించిన స్కూల్ ప్రిన్సిపాల్, అడ్మిన్ ఆఫీసర్ లావణ్యారెడ్డి, చంద్రశేఖర్ గౌడ్ ఉద్యోగులతో కలిసి శనివారం ఆమెకు రూ.37,000ల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మానస, లావణ్య, అడ్మిన్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ముషీరాబాద్ నియోజకవర్గ సిపిఐ, 4వ మహాసభ




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : చిక్కడ పల్లి, సూర్య నగర్, సిపిఐ కార్యాలయంలో సిపిఐ హైదరాబాద్ జిల్లా సమితి సభ్యులు చెట్టుకింది శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్. ఛాయాదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సిపిఐ పార్టీని బలోపేతం చేయడానికి, పార్టీ సిద్ధాంతాన్ని, లక్ష్యాలను ప్రజలకు మరింత చేరువ చేయాలనీ, పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. హైదరాబాద్ జిల్లా సహాయక కార్యదర్శి కం యాదగిరి కార్యకర్తలకు మాట్లాడుతూ అన్యాయమైన విధానాలు అనుసరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు నిర్మించడం అవసరమని, ప్రజల మధ్య తగువులు పెట్టి హింసను ప్రేరేపించడం వంటి చర్యలకు పాల్పడుతున్న మోదీ సర్కార్ ను గద్దెదించడం అనివార్యం అని అన్నారు. కార్మికుల శ్రమ దోపిడీ కోసం రాష్ట్రంలో కార్మికుల 8 గంటల పని విధానాన్ని మర్చి 10 గంటల పని చేయాలనీ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన జిఓ ను తక్షణమే రద్దు చేయాలనీ ఆమె డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ముషీరాబాద్ నియోజకవర్గ నాయకులు. శ్రీమన్. కుమార్ స్వామి. వసీం. హర్షిత్. రజిత. బాబర్. అలిగ మంజుల. సుజాత. మహేష్ .కట్ట శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ మహాసభ ముషీరాబాద్ నియోజకవర్గం సిపిఐ కార్యదర్శిగా చెట్టుకింది శ్రీనివాస్ , సహాయ కార్యదర్శులుగా జె సురేందర్. వెంకటస్వామి ఎన్నికైయ్యారు.

## రోటరీ దక్కన్ దాతృత్వ కార్ ర్యాలీ ముంజా క్యాన్సర్ ఆసుపత్రికి ఆధునిక యంత్రం కోసం నిధుల సేకరణ




మాదాపూర్ మేజర్ న్యూస్ : రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ దక్కన్ (ఆర్ఐ జిల్లా 3150) 'సేవే మహాధర్మం' అనే సూత్రంతో కొనసాగిస్తూ సమాజానికి మేలు చేసే విధంగా కార్యక్రమాలను చేపడుతోంది. ఈ క్రమంలో రెండవ దాతృత్వ కార్ ర్యాలీని హైదరాబాద్ నుండి నల్లగొండ జిల్లా డిండి వరకు ఘనంగా నిర్వహించారు%ఎ%. మొదటి సారి నిర్వహించిన ర్యాలీ అద్భుత విజయాన్ని సాధించడంతో ఈ ఏడాది మరింత ఉత్సాహంగా, విశేష ప్రాధాన్యత కలిగిన సేవా కార్యక్రమానికి నిధులు సేకరించే విధంగా ఈ ర్యాలీని కొనసాగిస్తున్నారు. ఈ ర్యాలీ ద్వారా లభించే మొత్తం నిధులను హైదరాబాద్‌లోని ముంజా క్యాన్సర్ ఆసుపత్రిలో అత్యాధునిక తరహా తదుపరి తరం జనన అవయవ విశ్లేషణ యంత్రాన్ని (నెక్స్ట్ జెనరేషన్ సీక్వెన్సింగ్ యంత్రం) కొనుగోలు చేయడానికి వినియోగించనున్నట్లు క్లబ్ అధ్యక్షురాలు అను ఖేంద్రి తెలిపారు. ర్యాలీని టైమింగ్, వేగం, దూరం ఆధారంగా నిర్వహించగా, దాదాపు 15 కార్లు ఇందులో పాల్గొంటున్నాయి. ప్రతి వాహనానికి సమాన అవకాశం కల్పించే విధంగా ర్యాలీ విధానాన్ని రూపొందించినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ ర్యాలీ ప్రత్యేకత ఏమిటంటే, పచ్చని పొలాలు, కాయలతో వున్న చెట్లు, వన్యప్రాంతాల మధ్యగా, నది తీర సోయగాలను తిలకిస్తూ పాల్గొనేవారు పర్యావరణం అందాలను ఆస్వాదిస్తూ ప్రయాణిస్తారు. ర్యాలీలో ప్రతి దశలో చిన్న విరామాలు ఇచ్చి స్థానిక వంటకాలు, సంస్కృతిని పరిచయం చేస్తూ, చివరగా డిండి చేరుకున్న తర్వాత ఉత్సాహవంతమైన సాయంత్రం వేడుకలను కూడా నిర్వహించారు. మొదటి ఎడిషన్‌లో డ్రైవర్లు, కుటుంబ సభ్యులు, సేవా సంకల్పం ఉన్న వారు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగా, ఈసారి మరింత ఎక్కువ మంది పాల్గొని "డ్రైవ్ చేసే సమయంలో వచ్చే ఉత్సాహం ఒకవైపు ఉంటే, దాని ద్వారా సమాజానికి ఉపయోగకరమైన కార్యక్రమానికి సాయం చేయగలమనే భావన మరొక వైపు ఉంటుంది. ఈ రెండింటినీ కలిపే విధంగానే ఈ ర్యాలీని రూపొందించాం," అని క్లబ్ అధ్యక్షురాలు అను ఖేంద్రి చెప్పారు. రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ దక్కన్ ఆరోగ్య సంరక్షణ, విద్య, సామాజిక అభివృద్ధి వంటి ముఖ్యమైన రంగాలలో సమాజానికి ఉపయోగపడే విధంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ర్యాలీ వంటి ఈవెంట్‌లు ద్వారా అవగాహనతో పాటు నిధులు సేకరించి అవసరమైన వనరులను సమాజానికి అందిస్తూ, ప్రతి ఒక్కరిని భాగస్వాములుగా చేసి ముందుకు తీసుకువెళుతోంది. ఈ ర్యాలీ మరొకసారి రోటరీ యొక్క 'సర్వీసు పైతానే గొప్పది' అనే సూత్రాన్ని నిలబెట్టేలా మారుతుందని నిర్వాహకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# సీసీ రోడ్ల పనులు ప్రారంభించిన కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివి జన్ అభివృద్ధి విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ స్పష్టం చేశారు. శనివారం మౌలాలి డివిజన్ పరిధిలోని క్రియేటివ్ నగర్, హనుమాన్ కాలనీ, మొగల్ కాలనీలలో నూ తనంగా నిర్మించబోయే సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. అనంతరం కార్పొరేట ర్ మాట్లాడుతూ..మల్కాజిగిరి ఎం పీ ఈటల రాజేందర్ సహకారంతో మంజూరైన జిహె చ్ఎంసీ నిధులతో కాలనీలలో రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభమైనాయని తెలిపారు. ఇందులో క్రియేటివ్ నగర్ లో రూ 18 లక్ష లు, హనుమాన్ కాలనీలో రూ 9 లక్షలతో రోడ్డు పనులు చేపడుతున్నట్లు ఆమె చెప్పారు. తమ కాలనీలో రోడ్ల పనులు ప్రారంభం కావ డం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ దంపతు లను పూలమాల, శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజిగిరి సీనియర్ నాయకుడు గున్నాల చంద్రశేఖర్ యాదవ్, మౌలాలి డివి జన్ ప్రెసిడెంట్ శివగౌడ్, శ్రీనివాస్ యాదవ్, రాజు, కిరణ్, పవన్, నిఖిల్, క్రియే టివ్ నగర్ కాలనీ గౌరవ ప్రెసిడెంట్ లోకనాథం, లక్ష్మీ, ప్రసాద్, రత్న, రాజ్యలక్ష్మి, భాస్కర్, హనుమా న్ కాలనీవాసులు శేఖర్ జి.పవన్ శర్మ, భాస్కర్, మనోజ్ యాదవ్ పాల్గొన్నారు.

# వర ప్రసాద్‌కు "స్ట్రాటజిక్ హెచ్ఆర్ లీడర్ ఆఫ్ ది ఇయర్" అవార్డు




జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: మై మనీ కర్మ ఇన్ఫోమెటిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో హెచ్.ఆర్. హెడ్‌గా సేవలందిస్తున్న %ఎ% వర ప్రసాద్ కి జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. గ్లోబల్ హెచ్ఆర్ ఎవలప్మెంట్, బెన్నెట్ యూనివ ర్సిటీ సంయుక్తంగా అందించే ప్రతిష్టాత్మక "స్ట్రాట జిక్ లీడర్ ఆఫ్ ది ఇయర్" అవార్డుతో ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని అవార్డును అందజేశారు. వర ప్రసాద్ మానవ వనరుల రంగంలో 18 సంవత్సరా లకుపైగా అనుభవాన్ని కలిగి ఉండగా, హెచ్డిఎఫ్సి బ్యాంక్, ఆర్బీఎల్ బ్యాంక్, శ్రీరామ్ గ్రూప్ వంటి ప్రఖ్యాత సంస్థల్లో కీలక నాయకత్వ బాధ్యతలు నిర్వహించారు. పీపుల్ ఎక్సలెన్స్, లీడర్‌షిప్ డెవలప్ మెంట్, హై-పర్ఫార్మెన్స్ వర్క్ కల్చర్ రూపకల్ప నలో ఆయన అందించిన సేవలు విశేషంగా ప్రశంసించదగ్గవి. ఈ అవార్డు ఆయన వృత్తి జీవితానికి న్యాయమైన గుర్తింపుగా నిలిచింది. కార్పొరేట్ వర్గాలు, మానవ వనరుల నిపుణులు ఈ గౌరవాన్ని ప్రశంసిస్తున్నారు.

## అనిత గుహాకు ' యదాద్రి ఎక్సలెన్స్ ' అవార్డు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కళాకృతి నృత్యాలయం మరియు ది డాన్స్ ఇండియా మ్యాగజైన్ సంయుక్తంగా గర్వంగా నిర్వహిస్తున్న 2 వ యదాద్రి జాతీయ నృత్యోత్సవం %-% 2025 ఈ నెల 17 , 18 తేదీలలో హైదరాబాద్ లోని రవీంద్ర భారతి నేషనల్ థియేటర్ లో ఘనంగా నిర్వహించబడనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా భారతీయ నృత్యకళలో విశిష్ట స్థానం సంపాదించిన కాలైమామణి విద్యూషి అనిత గుహా గారిని "యదాద్రి ఎక్సలెన్స్ అవార్డు" తో ఘనంగా సత్కరించనున్నారు. భరతనాట్యానికి అపూర్వమైన సేవలందించిన ఆమెను ఈ అవార్డు ద్వారా గౌరవించడం మాకు గర్వకారణంగా ఉందన్నారు

# 'బంగారు' పూర్ణిమ...!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : బంగారు తెలంగాణ ఫోక్ ఆర్ట్స అకాడమీ వ్యవస్థాపకులు విక్కీమాస్టర్ ఆధ్వర్యంలో గురుపూర్ణిమ వేడుకలు త్యాగరాయగానసభలో వేడుకగా జరిగాయి.నాట్యగురు వులు-క్రిష్ణప్రియ, పాలకొల్లు ఆనందమయి, శ్రీవాణి,ఉన్నవ కళ్యాణి హేమలత, లతారావు కావేటి,ప్రియ,నాగలాపురం సాయిపద్మజ,రవళిలను గురుసత్కారం చేసారు. వీరి శిష్యబృందం చేసి నాట్యాలు సమ్మోహనంగా సాగాయి.జస్టిస్ బూర్గుల మధుసూదన్, దైవజ్ఞశర్మ, కే.ఎన్.రావు, ఎం.నాగేశ్ ముదిరాజ్, పి.సాయిబాబా,డా.వీరభోగవసంతరాయలు ప్రజాపతి, చంద్రశేఖర్, పండిట్ అంజుబాబు అతిథులుగా పాల్గొని కళాకారులను, నాట్యగురువులను అభినందించారు. యాంకర్ రమణాచారి(ఓయూ) ,సుధీర్ పాల్గొన్నారు.

## గణేష్ బాబుకు తెలుగు వెలుగు సాహితీ వేదిక తెలుగు తేజాలు పురస్కారం ప్రధానం..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :పద్మశ్రీ డా. నందమూరి తారక రామారావు భారతరత్న శ్రీ పి వి నరసింహారావు జయంతి ఉత్సవాలు -2025 తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం వ్యవస్థాపకులు పోలోజు రాజ్ కుమార్ శని వారం త్యాగరాయ గాన సభ లో విజయవంతంగా నిర్వహించారు.ప్రముఖ సంఘా సేవకులు సేవారత్న కొండపి ఎస్ వి గణేష్ బాబు కు మూడు దశాబ్దాలగా స్వర్జిత విత్తంతో పలు రంగాల్లో నిస్వార్థ సేవలకు గాను సాహితీ , సామాజిక సేవా రంగంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నటరత్న పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు భారతరత్న శ్రీ పీవీ నరసింహారావు జయంతి పురస్కారం ప్రధానం చేశారు. గణేష్ బాబు మాట్లాడుతూ తనను ఈ అవార్డుకు ఎంపిక చేసిన తెలుగు వెలుగు సాహితీ వేదిక యజమాన్యానికి , వేదిక అలంకరించిన పెద్దలందరికీ కృతజ్ఞతలు , ధన్యవాదాలు తెలిపారు.తెలుగు తేజాలు పేర ఈ అవార్డ్ స్వీకరించడం తన అదృష్టం అన్నారు. తనను ప్రేమిస్తున్న , తనను ద్వేషిస్తున్న , తాను ప్రేమిస్తున్న , తాను పనిచేస్తున్న ట్వంటీ టు బై సెవెన్ సొల్యూషన్స్ కు, తల్లిదండ్రులకు అందరకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.తల్లిదండ్రులు చేసిన సేవలు , చెప్పినటువంటి పరోపకారార్థం ఇదం శరీరం అనే సూక్తి ని తూచా తప్పకుండా ఆచరించడానికి ప్రయత్నం చేస్తునాన్ను , ఈ మార్గంలో ప్రయాణానికి ఆ పరమాత్ముని శక్తిని ఇవ్వమని కోరుకుంటూ అందరికీ ధన్యవాదాలు తెలిపారు గణేష్ బాబు



నూతనంగా ఎన్నికైనటువంటి ఖైరతాబాద్ యాదవ సంఘం అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు మరియు యాదవ సోదరులు శనివారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి. విజయ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయ రెడ్డి వలతో వివిధ అంశాల గురించి చర్చించారు.
**మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్**

# హిందీ ప్రచార సభ కార్యక్రమములు అభినందనీయం

## కేంద్ర అధికార భాష శాఖ అధికారులు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిందీ ప్రచార సభ హైదరాబాద్ స్థాపించబడి 90 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందీ ప్రచార సభ హైదరాబాద్ ముఖ్య కార్యాలయాన్ని కేంద్ర అధికార బాషా శాఖ (న్యూఢిల్లీ) సందర్శించారు. కేంద్ర అధికార భాష శాఖ జాయింట్ డైరెక్టర్ రాజేష్ కుమార్ శ్రీవాస్తవ్, అసిస్టెంట్ డైరెక్టర్ భావనా సక్సేనా, డిప్యూటి డైరెక్టర్ రఘువీర్ శర్మ తదితరులు సందర్శించారు. ఈ సందర్భంగా హిందీ ప్రచార సభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్.గైబువల్లి కేంద్ర అధికార భాష అధికారులతో మాట్లాడుతూ.. సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. 1935లో స్థాపించిన హిందీ ప్రచార సభ 90 సంవత్సరాలు పూర్తి చేసుకుందని గుర్తు చేశారు. హిందీ ప్రచార సభ హైదరాబాద్, హిందీ భాషేతర రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలలో విస్తరించి ఉందన్నారు. ఇప్పటి వరకు దాదాపు 80 లక్షల మంది విద్యార్థులు హాజరై హిందీ భాషను నేర్చుకున్నట్లు తెలిపారు. హిందీ ప్రచార సభ విభిన్న కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా భారతదేశ మొట్టమొదటి రాష్ట్రపతి డాఎం రాజేంద్రప్రసాద్, పూర్వ రాష్ట్రపతులు జ్ఞాని జైల్ సింగ్, శంకర్ దయాల్ శర్మ, పూర్వ ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు, పూర్వ హెూం మంత్రి ఎస్. బి. చౌహాన్, కె.ఎల్. శ్రీమతి, భీమ్ సేన్ సచ్చర్, కె.జి. సయ్యదన్, పూర్వ గవర్నర్లు కుముద్మెన్ జోషి, సూర్జిత్సింగ్ బర్నాల, కృష్ణకాంత్, సుశీల్ కుమార్ షిండే, పూర్వ ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు, సుష్మా స్వరాజ్, హిందీ ప్రముఖులు రామారీ సింహ్ దినకర్, హరివంశరాయ్ బచ్చన్, మహాదేవి వర్మ, వందేమాతరం రామచంద్రరావు, తదితర అనేక మంది హిందీ సాహిత్యకారులు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల మంత్రులు, అధికారులు హాజరయ్యారని గుర్తు చేశారు. 90వ వార్షికోత్సవ సభలో ప్రస్తుత తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారని, హిందీ ప్రచార సభకు ఎంతో ఘన చరిత్ర ఉందని, హిందీ ప్రచార సభ ద్వారా వెలువడే “వివరణ” పత్రిక 50 సంవత్సరాలు పూర్తి చేసుకుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హిందీ ప్రచార సభ పరీక్ష సంచాలకులు ప్రొఫెసర్ సురేష్ పురీ, స్పెషల్ ఆఫీసర్,శృతికాంత్ భారతి, సభ్యురాలు విజయా వాగ్మాడె, న్యాయ సలహాదారులు ప్రముఖ న్యాయవాది జె. వెంకటరామ్ నరసింహ్ రెడ్డి, తెలంగాణ హిందీ ప్రచార సభ అధ్యక్షుడు రామచందర్, సెక్రటరీ ఏ.కె. రాజ్, హిందీ ప్రచారసభ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# పద్మ సేవలు ఘనం...

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :సీనియర్ సూపరిం టెండెంట్ (సిటీ స్మాల్ కాజెస్ కోర్ట్) పి.వెంకట పద్మ అంజనీ కుమారి యువతేజం ఆధ్వర్యం లో నడుస్తున్న ఓల్డ్ ఏజ్ హెూమ్ లో ఆహారాన్ని అందించారు.ఆమె పుట్టినరోజును పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించారు.సమాజ సేవ కళాకారులను ఆదుకోవడం నిరాంతర సేవా గుణం ఆమె అభిలాష అని యువతేజం పేర్కొంది. పద్మా వెంకటేష్ సంధ్యారాణితో పాటు పలు కళా సంస్థలు బీసీ ఎస్సీ ఎస్టీ విద్యాలయాల వెల్ఫేర్ హాస్టల్స్ ప్రతినిధులు పద్మ సేవలను ఓ ప్రకటనలో కీర్తించారు.: ముషీరాబాద్ మేజర్ న్యూస్

# బోనాల పండుగకు ఆహ్వానం



హయత్ నగర్, మేజర్ న్యూస్: బోనాల పండుగ సందర్భంగా నాగోల్ మహంకాళి, పోచమ్మ ఆలయంలో నిర్వహించనున్న వేడుకలకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తను నవచైతన్య యువజన సంఘం నాయకులు ప్రదీప్, బంటి ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. శుక్రవారం నాగోల్ లోని ఉప్పల క్యాంప్ కార్యాలయంలో ఆయనను కలిసి వేడుకలకు హాజరుకావాలని, అమ్మవారి పూజలు పాల్గొనాలని ఆహ్వానించారు.

# లబ్ధిదారులకు ‘సీఎంఆర్ఎఫ్’ చెక్‌లు పంపిణీ

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్య చికిత్స కోసం మౌలాలి డివిజన్ కు చెందిన 9 మంది పేద లు సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకున్నా రు. వీరి అభ్యర్థనను పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరికీ కలిపి రూ 2,94,000 ఆర్థిక సహాయం మంజూరు చేశారు. సంబంధిత సీఎం ఆరష ఎఫ్ చెక్ లను శనివారం మల్కాజిగిరి ఎమ్మె ల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తన కార్యాలయం లో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోనార్ భాగ్యానంద్ రావు, హబీబుద్దీన్, దుంబాల సత్తయ్య, మహ్మద్ ఉస్మాన్, అమీనుద్దీన్, వంశీ ముదిరాజ్, బుద్ధి నర్సింగ్ రావు, గౌలీకర్ దినేష్, రాజశేఖర్,నవాబ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# సమీక్ష



:గాంధీనగర్ డివిజన్ అధ్యక్షులు ముడారపు రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో గాంధీనగర్ డివిజన్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారత రాష్ట్ర సమితి గాంధీనగర్ డివిజన్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత రాష్ట్ర సమితి రాష్ట్ర యువ నాయకులుముఠా జై సింహా .ప్రధాన కార్యదర్శి పోతుల శ్రీకాంత్,ముఠా నరేష్,పున్న సత్యనారాయణ,ఆకుల శ్రీనివాస్,పాశం రవి,గుండు కృష్ణ ప్రసాద్,జీ వెంకటేష్,ఎం దేవయ్య,ఎం డి గౌస్ భాయ్,షేక్ జహంగీర్,ఈ విట్టల్,ఎస్ టి ప్రేమ్,పి రాజకుమార్,గడ్డమిది శ్రీనివాస్,టి యాదగిరి, హనుమంతు,సంతోష్,రవి శంకర్ గుప్త,శ్రీహరి,వంశీ,సందిరి గంగాధర్,సందిరి యాదగిరి,ఎం ఆనంద్ కుమార్,రచ్చ నరేష్,చందు,కుమారస్వామి, పాండు నాయక్,పరమేష్, తదితరులు పాల్గొన్నారు **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# సామాన్యులకు బ్యాంకులను దూరం చేస్తున్న పాలకులు

**● కెఎంబిఇయు 31వ జాతీయ మహాసభలు ప్రారంభం ● ఎఐబిఇఎ ప్రధాన కార్యదర్శి సిహెచ్.వెంకటాచలం విమర్శ**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సామాన్య ప్రజలకు సేవలందించేందుకు జాతీయకరణ చేసిన బ్యాంకులను పాలకులు క్రమంగా ప్రజలకు దూరం చేసేందుకు, తద్వారా ప్రభుత్వరంగ బ్యాంకులను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని అఖిల భారత బ్యాంక్ ఉద్యోగుల అసోసియేషన్ (ఎఐబిఇఎ) ప్రధాన కార్యదర్శి సిహెచ్.వెంకటాచలం విమర్శించారు. నేటి పాలకులు యాజమాన్యాలకు మద్దతునిస్తూ వారి పక్షం వహిస్తున్న నేపథ్యంలో యూనియన్లు, ఉద్యోగులు, కార్మికుల ఐక్యత మరింత అవసరమని, సమస్యల పరిష్కారానికి పోరాటం ఒక్కటే మార్గమన్నారు. శనివారం ‘కామ్రేడ్ కె.జె.రామకృష్ణారెడ్డి సభా ప్రాంగణం’ (కాచిగూడ మ్యాడం అంజయ్య హాల్) లో కొటక్ మహింద్రా బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ (కెఎంబిఇయు) 31వ జాతీయ మహాసభలను సిహెచ్.వెంకటాచలం ప్రారంభించారు. కెఎంబిఇయు అధ్యక్షులు వి.నాగరాజ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ సభలో ఎఐబిఇఎ జాతీయ కార్యదర్శి, ఆహ్వాన సంఘం చైర్మన్ బి.ఎస్.రాంబాబు, కొటక్ మహింద్రా బ్యాంక్ సిహెచ్ఆర్ఓ అనుపమ్ కౌర, ఇఆర్ విభాగం హెడ్ రావ్ సాహెబ్ కంగనే, కెపిబిఇఎఫ్ ప్రధాన కార్యదర్శి జయంత్, ఎఐకెబిఇఎ ప్రధాన కార్యదర్శి కె.జి.ఫణీంద్ర, ఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎ.ఆర్.సుజిత్ రాజు, కెఎంబిఓఎ ప్రధాన కార్యదర్శి జితేంద్రప్రసాద్ షా, కెఎంబిపిడబ్లు ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకటేష్ బాబు తదితరులు ప్రసంగించారు. సభలో సిహెచ్.వెంకటాచలం ప్రారంభోపన్యాసం చేస్తూ. కార్పొరేట్ శక్తులు ఉద్యోగుల శ్రమను మరింతగా దోపిడీ చేయడానికి పది గంటల పని విధానాన్ని తెచ్చేందుకు కుట్రలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారంనాడు ఇంట్లో ఉద్యోగులు భార్యను ఎంత సేపు చూస్తారని, వారానికి 90 గంటలు పనిచేయాలని ఎల్ %డ% టి సిఈఓ సుబ్రమణ్యం చేసిన వ్యాఖ్యల పట్ల వెంకటాచలం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బి.ఎస్.రాంబాబు మాట్లాడుతూ.. బ్యాంకుల జాతీయకరణను వ్యతిరేకించిన వారే ప్రస్తుతం దేశాన్ని పరిపాలిస్తుండడం దురదృష్టకరమన్నారు. కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ కనీసం నిరసనను తెలిపే హక్కును కొల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉద్యోగులు, కార్మికులకు అవసరమైన వేతన సవరణ, సదుపాయాలు కల్పించే విషయంలో కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులు, యూనియన్ల సహనాన్ని పరిక్షిస్తున్నాయన్నారు. సామాన్య ప్రజలకు బ్యాంకింగ్ సేవలను మరింతగా అందుబాటులోకి తీసుకురావడానికి ప్రైవేటు బ్యాంకులను జాతీయకరణ చేయాలని, అన్ని బ్యాంకులలో శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగులను నియమించాలని, మారిన పరిస్థితులకు అనుగుణంగా బ్యాంకులలో సదుపాయలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనుపమ్ కౌర మాట్లాడుతూ.. మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఉద్యోగులు కూడా తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, లేనట్లయితే బ్యాంకుల మనుగడ, ఉద్యోగుల భద్రత ప్రమాదంలో పడుతుందన్నారు. కొటక్ బ్యాంక్ ఉద్యోగుల సమస్యలు, డిమాండ్ త్వరలోనే బ్యాంక్ సానుకూల నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. ఈ మహాసభలలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (ఎపిటిబిఇఎఫ్) అధ్యక్షులు టి.రవీంద్రనాథ్, ప్రధాన కార్యదర్శి ఉదయ్ ఉప ప్రధాన కార్యదర్శి సమద్ కార్యదర్శి జి.నల్లపరెడ్డి పాల్గొన్నారు.

**TENDER NOTICE**
**PRIME LAND FOR LEASE AT**
**Dr.M. PRABHAKARA REDDY**
**CHITRAPURI COLONY**

TELUGU CINE WORKERS CO-OPERATIVE HOUSING SOCIETY LIMITED **Regd.No.TBC-608**, invites **“EXPRESSION OF INTEREST”** for prime land lease, for construction, establishment and maintenance of Commercial Complex building and Health Centre on BUILD, OPERATE, TRANSFER (BOT) basis at Dr.M.Prabahakara Reddy Chitrapuri Colony, ManikondaJagir (Post), Gandipet (M), Hyderabad - 500 104 in around 2033 Sq. Yards plot areabeside MIG 1ST block for a period of 33 years.

Interested parties can obtain "application form set" from the Society office at Chitrapuri Colony on all working days from 10.30 AM to 5.00 PM by submitting Demand Draft for Rs.25,000/- (non- refundable) for each application in favour of “TELUGU CINE WORKERS CO-OPERATIVE HOUSING SOCIETY LIMITED” payable at Hyderabad.

Sale of application from 14-07-2025 to22-07-2025 on all working ays from 10.30 AM to 5.00 PM.

Last date for submission of application is up to 05-08-2025 3.00 PM.

Opening of application Bids on 05-Aug-2025at 4.00 PM.

Society reserves the right to accept or reject any tender without assigning any reason.

Contact Cell.No.: **9381970297**
Email: **Chitrapuricolony@gmail.com**

**Date: 12.07.2025**

Sd/- **(P. Satyanarayana Dora)**
Secretary

# హిమాయత్ నగర్‌లో అంబరాన్నంటిన బీసీ నేతల సంబరాలు

- దశాబ్దాల బీసీల కలను నెరవేర్చిన ఘనుడు రేవంత్ రెడ్డి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి బీసీ నేతల పాలాభిషేకం
- ఉత్సాహంతో అంబరాన్ని అంటిన సంబరాలు
- కాంగ్రెస్‌ను బీసీలు కడుపులో పెట్టి చూసుకుంటారు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఆర్డినెన్స్ తో బీసీల 42 శాతం రిజర్వేషన్లను ఎన్నికల హామీ మేరకు అమలు చేస్తామని క్యాబినెట్ మీటింగ్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించడం చారిత్రాత్మకమని బీసీ నాయకుడు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జి రామన్ గౌడ్ అన్నారు. దశాబ్దాల బీసీల కలను నెరవేర్చిన ఘనుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కీర్తించారు. ఈ మేరకు శనివారం ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్ద ఉన్న జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. స్థానిక కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ, వివిధ బీసీ కుల సంఘాల నేతలు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సామాజిక న్యాయం నెరవేరుతుందని వెల్లడించారు. ఎన్నికల హామీ మేరకు కామారెడ్డి డిక్లరేషన్ ను తూచా తప్పకుండా పాటించి, దేశానికి కాంగ్రెస్ పార్టీ దిక్సూచిలా నిలిచిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ఆశయాలకు వారధిగా నిలిచి దేశవ్యాప్త పెను సంచలనానికి మార్గదర్శకుడయ్యాడని కార్యక్రమ ముఖ్య అతిథి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముజాహిద్ ఆలం ఖాన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు నయీమ్, అశోక్, ప్రసాద్, ఓం ప్రకాష్, పూర్ణచందర్, ప్రియ రాజ్, ప్రదీప్, సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీర్స్ సంస్థకు రమణ నాయక్, మర్రి రమేష్ ఎన్నిక



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రతిష్టాత్మకమైన ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా తెలంగాణ కేంద్రానికి చైర్మన్ గా ఆచార్య డా.రమణ నాయక్, కార్యదర్శి గా మర్రి రమేష్ ఎన్నికయ్యారు. శనివారం ఖైరతాబాద్ లోని సంస్థ కార్యాలయంలో జరిగిన ఎన్నికల్లో వారిద్దరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండేళ్ల పాటు వీరు ఈ పదవిలో కొనసాగుతారు. దేశవ్యాప్తంగా విస్తరించిన ఈ సంస్థకు తెలంగాణలో హైదరాబాద్ తో పాటు వరంగల్, కొత్తగూడెం, రామగుండం లలో కేంద్రాలు ఉన్నాయి. సివిల్, మైనింగ్ ఇంజనీర్లకు నిపుణుల సలహాలు, వర్క్ షాపులు నిర్వహిస్తూ అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్న ఈ సంస్థకు 105 ఏళ్ల ఘన చరిత్ర ఉంది. తెలంగాణ ఆవిర్భవించిన తరువాత ఈ సంస్థ చేపట్టిన అనేక కార్యక్రమాలతో పలు సార్లు దేశంలోనే ప్రముఖ కేంద్రంగా హైదరాబాద్ లోని ఖైరతాబాద్ కేంద్రానికి పురస్కారాలు లభించాయి. చిత్తశుద్ధితో మంచి కార్యక్రమాలు నిర్వహించి సంస్థకు మరింత ఉన్నత గౌరవం కల్పించే దిశగా కృషి చేస్తామని నూతన అధ్యక్ష, కార్యదర్శులు రమణ నాయక్, మర్రి రమేష్ తెలిపారు. ఇంజనీర్లకు వృత్తిపర నైపుణ్యం పెంపొందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. తమపై నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు వారు సభ్యులకు, పూర్వ చైర్మన్లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఇటు ప్రభుత్వాన్ని అటు ప్రజలను తప్పుదోవ పాటిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, కొందరి స్వలాభ ప్రయోజనాల కోసం ఇతరులను ఇబ్బంది పెట్టడం సరికాదని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి, ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీ వాసుల విన్నపం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీ గుండా 100 అడుగుల రహదారి ప్రవేశపెట్టే ప్రయత్నాలు నిలిపివెయ్యాలని సంబంధిత అధికారులను కోరారు. ఎన్నో సంవత్సరాల నుండి నివసిస్తున్న ప్రజలను భయభ్రాంతులకు గురిచేయొద్దన్నారు. రియల్ ఎస్టేట్ భడా వ్యాపరులు వారి స్వలాభ ప్రయోజనాల కోసం ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుత్రోవ్వా పట్టించే ప్రయత్నం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. ప్రణీత్ ఆంటీలియా కాంపౌండ్ వెనుక భాగంలోని భూమి సర్వే నంబర్ 170, ఉప సర్వే నంబర్లు, నిషేధిత జాబితాలో ఉన్నాయని, అదేవిధంగా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు. ఈ భూమిని సర్వే జరిపించి మల్లంపేట నివాసితుల కోసం కమ్యూనిటీ హాల్, ఫంక్షన్ హాల్ వంటి ప్రజా ప్రయోజనార్ధ కార్యక్రమాల కోసం వినియోగిస్తామని హామీ ఇచ్చారు. ఎటువంటి రియల్ ఎస్టేట్ దందాలకి భయపడాల్సిన అవసరం లేదని కాలనీ వాసులకి హామీ ఇచ్చారు. హైడ్రా అధికారులతో, నిజాంపేట్ మున్సిపాలిటీ కార్పొరేషన్ అధికారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రణీత్ ఆంటీలియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ రెడ్డి గండికోట, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు దుర్బాకుల, ఉపాధ్యక్షులు శ్రీరాజ్ రెడ్డి, కమ్యూనిటీ వాసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంతరాయం కలగకుండా కరెంటు సరఫరాకు చర్యలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: అంతరాయం కలగకుండా సరఫరాకు చర్యలు తీసుకుంటున్నామని డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని వినాయక్ నగర్ కాలనీ, కొలను శివారెడ్డి నగర్ కాలనీ, రాజరాజేశ్వరి కాలనీ లో పాత వైర్లను, ట్రాన్స్ఫార్మర్లను రీప్లేస్ చేశారు. సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షాకాలం ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు సమస్యలు రానీయకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హయత్ నగర్ కరెంట్ ఏఈ ఖాద్రి, కరెంట్ డిపార్ట్మెంట్ అధికారులు, లైన్మెన్ యాదయ్య, శివ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితునికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పరామర్శ



కాప్రా, మేజర్ న్యూస్: అనారోగ్యంతో బాధపడుతూ నాచారం ఈఎస్ ఐ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చర్లపల్లి డివిజన్ కి చెందిన కొమ్ము సురేష్ ని శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే, డాక్టర్లకు సూచించారు

# మియాపూర్‌లో తీవ్ర విషాదం

## నీటి సంపులో పడి బాలుడు మృతి

మియాపూర్,మేజర్ న్యూస్ : నీటి సంపులో పడి నాలుగు సంవత్సరాల మృతి చెందిన ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. మియాపూర్ లోని హాఫీజ్‌పేట్ మార్తాండ నగర్ కాలనీలో శ్రీను, నీల దంపతుల నాలుగేళ్ల కుమారుడు అభి ఇంటి పరిసరాల్లో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు జులై 12న నీటి సంపులో పడి మృతి చెందాడు. కూలి పనుల కోసం ఉదయాన్నే ఇంటి నుంచి వెళ్లిన తల్లిదండ్రులు తమ కుమారుడు మరణ వార్త విని కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఇంటి యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే తమ కుమారుడు ప్రాణాలు కోల్పోయాడని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు సెల్‌ఫోన్లను అందజేసిన బంజారహిల్స్ డివిజన్ ఏ.సి.పి. ఎస్.వెంకట్‌రెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బంజారహిల్స్,జూబ్లీహిల్స్ డివిజన్ల పోలీసులు ఎంతో చాకచక్యంగా వ్యవహారించి, మొబైల్‌లను పోగొట్టుకున్న బాధితులకు తిరిగి వారికి మొబైల్‌లను శనివారం బంజారహిల్స్ డివిజన్ కార్యాలయంలో డివిజన్ ఏ.సి.పి.ఎస్.వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మొబైల్ పోగొట్టుకున్నవారు,కనిపించకుండాపోయిన మొబైల్‌లను తమ క్రైమ్ పోలీసులు ఎంతో చాకచక్యంగా వ్యవహారించి, 67 మొబైల్‌లను స్వాధీనం చేసుకుని,బాధిత యాజమానులకు నేరుగా అప్పగించారు. మొబైల్ ఫోన్లను రికవరి చేయడంలో ఇన్‌స్పెక్టర్లు ఎస్.ఎం.బషీర్ అహ్మద్, డి. శ్రీనివాస్,మహ్మద్ యాసిన్ అలీ,ఎస్.ఐ. సురేందర్‌తోపాటు బంజారహిల్స్,జూబ్లీహిల్స్, మాసబ్‌ట్యాంక్,ఫిల్మ్‌నగర్ పోలీసు సిబ్బంది ఎంతో కీలక పాత్రను పోషించారని ఆయన చెప్పారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# డంపింగ్ యార్డ్‌ని తక్షణమే తరలించాలి : ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : డంపింగ్ యార్డును ఇక్కడి నుంచి తక్షణమే తొలగించాలని, చుట్టుపక్కల ప్రాంతాల్లో నివసించే ప్రజలు చెత్త దుర్గంధంతో తీవ్రమైన ఆనారోగ్యాల బారిన పడుతున్నారని ఆకుల సతీష్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో గత ఐదు సంవత్సరాలుగా సర్వే నెంబర్ 186 నందు డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ డంపింగ్ యార్డ్ ను ఆనుకొని డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు, డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాల నఉందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా నిజాంపేట్ కార్పొరేషన్ డంపింగ్ యార్డ్ జవహర్ నగర్ కి చెత్త తరలించడానికి కాంట్రాక్టర్లకి దాదాపు 25 కోట్లు వరకు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, గత అధికారంలో ఉన్న ప్రజా ప్రతినిధులు కాంట్రాక్టర్ల నుంచి కమిషన్ల కోసమే కొనసాగించారన్నారు. ఇప్పుడు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికార పార్టీ నాయకులు కనీసం సమస్యను పరిష్కరించడానికి ప్రాసెస్ యూనిట్ 5 కోట్లతో ఏర్పాటు చేసే అవకాశం ఉన్న చేయకపోవడంలో ఉద్దేశం అదే కనిపిస్తుందని అన్నారు. తక్షణమే డంపింగ్ యార్డ్ ని తరలించాలని లేదంటే డంపింగ్ యార్డ్ ప్రాసెస్ యూనిట్ ని సర్వే నెంబర్ 284లో ఏర్పాటు చేయాలని, డంపింగ్ యార్డ్ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్, కమిషన్ పై విజిలెన్స్ విచారణ జరపాలన్నారు. లేనియెడల డబుల్ బెడ్ రూమ్ ప్రజలతో కలిసి డంపింగ్ యార్డ్ ని ముట్టడిస్తామని ఆకుల సతీష్ డబుల్ బెడ్ రూమ్ లో వాసులు నిరసన తెలిపి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ లో వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## లాల్‌దర్వాజాలోని శ్రీసింహవాహినీ మహంకాళి అమ్మవారి బోనాల బ్రోచర్ ఆవిష్కరణ




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః లాల్‌దర్వాజాలోని సింహవాహినీ మహంకాళి అమ్మవారి బోనాల ఏర్పాట్లకు పకడ్బందిగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి శైలజా రామయ్యర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం లాల్‌దర్వాజాలోని ఢిల్లీ స్వీట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన లాల్‌దర్వాజా బోనాల కమిటీ సభ్యులు,జిల్లా అధికారులతో చేపట్టే పనులపై దేవాదాయ శాఖ కమీషనర్ వెంకట్రావు,నగర అదనపు పోలీస్ కమీషనర్ విక్రమ్‌సింగ్ మాన్‌లతోకల్సి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర అదనపు పోలీస్ కమీషనర్ విక్రమ్‌సింగ్ మాన్ మాట్లాడుతూ భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవాలయంలోపల,బయట ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా దేవాదాయ,పోలీసులు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. దేవాలయం బయట ప్రాంతంలో నాలుగు ప్రసాద కౌంటర్లు ఏర్పాటు చేసి,ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. పాసుల విషయంలో అన్ని శాఖల అధికారులు ముందుగానే పోలీస్ శాఖను సంప్రదించాలని ఆమె సూచించారు. స్థానిక పెఒలీసుల పర్యవేక్షణలోకంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నగర అదనపు పోలీస్ కమీషనర్ దేవాలయంవద్ద తమ పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండి,భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా గట్టీ చర్యలు తీసుకుంటున్నట్లు,స్థానిక లీసుల పర్యవేక్షణలో ఆలయ ప్రాంగణంవద్ద ప్రత్యేకంగా పోలీస్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. బోనాల ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పాతబస్తీలో భారీగా అదనపు పోలీసు బలగాలనుసైతం రంగంలోకి దింపి,శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రారంభంలో వారందరుకల్సి ప్రత్యేకంగా అమ్మవార బోనాల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సౌత్ జోన్ డి.సి.పి. స్నేహ మెహ్రా,ట్రాఫిక్ డి.సి.పి.వేంకటేశ్వర్లు,ఐ.ఎన్.పి.ఆర్. అదనపు సంచాలకులు డి.ఎస్. జగన్,బల్దియా అదనపు కమీషనర్ రఘుప్రసాద్,దేవాలయ కమిటీ సభ్యులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఈ నెల 17 నుంచి 22 వతేదీ వరకు శ్రీ పైనీరు ముత్యాలమ్మ దేవాలయ బోనాల ఉత్సవాలు

### బ్రోచర్ విడుదల చేసిన కమిటీ ప్రతినిధులు



చార్మినార్, మేజర్ న్యూస్:హైదరాబాద్ పాతబస్తీ దూద్ బౌలిలోని శ్రీ పైనీరు ముత్యాలమ్మ దేవాలయ బోనాల ఉత్సవాలు ఈ నెల 17వ తేదీ నుంచి 22వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలను పురస్కరించుకుని దూద్ బౌలీ శ్రీ పై ముత్యాలమ్మ దేవాలయ ఆవరణలో జరిగే పూజా కార్యక్రమాల వివరాలను తెలిపే ఆలయ బ్రోచర్ ను శ్రి పైనీరు ముత్యాలమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ దోరేటి ఆనంద గుప్తా, అధ్యక్షులు వెంకటాచలం ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కట్టా నరసింహారావు, ఆలయ ప్రతినిధులు శ్రీనివాస చారి, సంతోష్ గుప్తా, సుధాకర్, రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే బోనాల ఉత్సవాల సందర్భంగా నిత్య పూజా కార్యక్రమాలు ఇలా కొనసాగనున్నాయి. ఈ నెల 17వ తేదీన ఉ? 6 గం?లకు అభిషేకము, 8.00 గం?లకు కలశస్థాపన పూజ సా? 6 గం?లకు అమ్మవారి ఘటము ఎదుర్కోకు, శ్రీ మల్లన్న దేవాలయము బహదూర్పూరా నుండి దూద్ బౌలి మీదుగా మహారాజ్ గంజ్, చటక్నిపుర వీధుల నుండి అమ్మవారి దేవాలయమునకు చేరుతుంది. ఘటాదారులుగా నరేష్, పోతురాజులుగా ప్రకాష్ ముదిరాజ్, లాల్సింగ్, సోను వ్యవహరిస్తారు. 18వ తేదీన ఉ? 6 గం?లకు అమ్మవారి అర్చన, సా? 4 గం౹ఎలకు అమ్మవారికి సామూహిక కుంకుమార్చన, చప్పన్భాగ్ నివేదన. 19వ తేదీన ఉ? 6 గం?లకు అమ్మవారికి శాఖాంబరి అలంకరణ పూజ, మ?2 గం?లకు అమ్మవారి తొట్టెల ఊరేగింపు హుస్సిని ఆలం నుండి పోతరాజు లాల్సింగ్ %డ% సోను మేళతాళాలతో అమ్మవారి దేవాలయమునకు చేరును. 20వ తేదీ నాడు ఉ? 5 గం?లకు అమ్మవారి అభిషేకం, పూజ, అమ్మవారికి బోనాల సమర్పణ. ముఖ్యఅతిధులచే పూజా కార్యక్రమము తరువాత సాంస్కృతిక కార్యక్రమాలు జరుగును. సాయంత్రం 7.30ని? లకు అమ్మవారి దేవాలయం వద్ద స్వాగత వేదిక నుండి అమ్మవారి ఘటము, అమ్మవారి వలారం బండ్లకు, పోతరాజులకు మరియు బోనాల ఊరేగింపులకు ముఖ్యఅతిధుల స్వాగతించెదరు. 21వ తేదీన ఉ? 10.30 ని?లకు మహంకాళి ఉపాసకురాలు జోగిని అనురాధ గారిచే రంగము తర్వాత గావు మరియు బలిగింప మ? 3.00గం?లకు అమ్మవారి ఘటము దేవాలయము నుండి దూద్ బౌలి మీదుగా, బారాగల్లి, హుస్సేనీ ఆలం. కసరట్ట, చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారికి దేవాలయం చేరి, ఉమ్మడి దేవాలయ ఊరేగింపులో కలసి ముచుకుందా నదీ తీరం (డిల్లీదర్వాజ) కు చేరుతుంది. 22వ తేదీనా ఉ? 6 గం?లకు అమ్మవారికి పూల అలంకరణ మరియు అర్చన పూజ సా? 4 గం?లకు మహా అన్నప్రసాదం వితరణ జరుగును.

## పెండింగ్‌లో ఉన్న పెన్షన్స్ మంజూరుకు కృషి చేయాలి : ఎన్.వినయ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఇంటరీ మహిళల పెన్షన్స్ గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్నాయని ఆ పెన్షన్స్ మంజూ రుకు కృషి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎన్.వినయ్ కోరారు. ఈ మేరకు శనివారం ఆయన మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని కలిసి విన తిపత్రం సమర్పించారు. తమ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి, పరిష్కారానికి చొరవ చూపాలని ఆయన కోరారు. అదే విధంగా ఈ నెల 16వ తేదీన నేరేడ్ మెట్ ముడుగుళ్ళు ఎస్ ఎస్ ఫంకషన్ హాల్లో జరిగే పెన్షన్ దారు ల ఆవేదన సభకు వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్ని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని వినయ్ కోరారు.ఈ కార్య క్రమంలో వికలాంగుల సంక్షేమ సంఘం అధ్య క్షుడు జి.సురేష్ కుమార్, వీహెచ్ పి నాయకు లు షేక్.షబానా, మధుసూదన్ రెడ్డి, కె.బి. జయహరి, శంకర్ రెడ్డి, భూమయ్య, వెంకట మ్మ, స్వామి తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు




దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని, సమస్యల పరిష్కారంతోపాటు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని, ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అదే విధంగా పలు ప్రాంతాలలో జరుగుతున్న బోనాల పండుగ ఉత్సవాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వానించారు.

## ముఖ్యమంత్రి, మంత్రి చిత్ర పటాలకు పాలాభిషేకం

### బీసీ కులగణన చర్యల ప్రారంభంపై కాంగ్రెస్ పార్టీ నేతల హర్షం



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. ఎంతో కాలంగా బీసిలు ఎదురుచూస్తున్న 42 శాతం రిజర్వేషన్ల ప్రక్రియ ఇంత కాలానికి ప్రారంభం కావడం కాంగ్రెస్ పార్టీకి బీసిలపై ఉన్న కమిట్‌మెంటును తెలియజేస్తుందని ఆ పార్టీ నాయకులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి మురలీ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. బీసీ కులగణనపై తెలంగాణ ప్రభుత్వం చర్యలు ప్రారంభించిన సందర్భాన్ని పురస్కరించుకొని మురలీగౌడ్ ఆద్వర్యంలో ఆ పార్టీ నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్ర పఠాలకు శనివారం పాలాభిషేకం చేశారు. అనంతరం మురలీ గౌడ్ మాట్లాడుతూ జనాభాలో పెద్ద శాతం ఉన్న బీసీలు రిజర్వేషన్ కోరుతూ పోరాటాలు చేస్తున్నారు. కులగణన నిర్వహించి 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న మంచి ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించడం శుభపరిణామం అని హర్షం వ్యక్తం చేస్తు ముఖ్యమంత్రి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు వినోద్ కుమార్, శ్రీనివాస్ గౌడ్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్‌టీపీసీ తెలంగాణ మీడియా డైరెక్టర్‌గా చంద్ర శేఖర్ నియామకం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, తెలంగాణ శాఖ మీడియా డైరెక్టర్ గా జర్నలిస్ట్ గాజుల చంద్రశేఖర్ ను నియమిస్తూ సంస్థ అధ్యక్షులు చైతన్య జంగా , కార్యదర్శి విజయ్ వర్మ లు నియామక పత్రం అందజేశారు. ఈ మేరకు శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో బాలీవుడ్ నటి పూజా గంగూలీ , విలక్షణ నటులు శుభోదయం సుబ్బారావు లు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఈ కార్యక్రమం లో బాలీవుడ్ సింగర్ అస్మిత, తెలంగాణ మీడియా చైర్మన్ కిరణ్ బేజాడి , నటీమణులు రోజాభారతి, కవిత లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చైతన్య జంగా మాట్లాడుతూ.. అంతర్జాతీయ సాంకేతిక ను అందిపుచ్చుకోవటం ఇతర రాష్ట్రాల , దేశాల వారు తెలంగాణ లో చిత్రీకరణ జరుపుకొనేలా ప్రోత్సహించడానికి ఎఫ్ టీ పీ సి కృషి జరుపుతోందని అన్నారు.కార్యదర్శి విజయ్ వర్మ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయాల మేరకు హైదరాబాద్ ని అంతర్జాతీయ చిత్రపరిశ్రమకు అడ్డా గా మార్చే దిశగా తమవంతు ప్రయత్నాలు చేస్తామని వెల్లడించారు.మీడియా డైరెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. తెలంగాణ స్థానిక కళాకారులు సాంకేతిక నిపుణులకు జాతీయ స్థాయిలో అవకాశాలు దక్కేలా తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.చంద్రశేఖర్ ఈ అవకాశం కల్పించిన అధ్యక్ష కార్యదర్శులకు కిరణ్ బేజాడి ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణా లో వున్న అద్భుతమైన లొకేషన్స్ కి బాలీవుడ్ లో ప్రాచుర్యం కల్పిస్తానని నటి పూజా గంగూలీ తెలిపారు.పలు కార్యక్రమాలతో చలన చిత్ర అభ్యున్నతికి కృషి చేస్తున్న ఎఫ్ టి పీ సీ ని విలక్షణ నటులు శుభోదయం సుబ్బారావు అభినందించారు

# బోనాల పండగకు సర్వం సిద్ధం : డాక్టర్ కోట నీలిమ

హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : ఉజ్జయిని మహంకాళి బోనాలకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పీసీసీ ఉపాధ్యక్షురాలు, సనతనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ తెలిపారు. శనివారం మహంకాళి ఆలయ పరిసరాల్లో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. అమ్మవారిని దర్శించుకొని ఒడి బియ్యం పోసేందుకు మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో ఆలయ పరిసరాలు కోలాహలంగా మారాయని చెప్పారు. ఈ సందర్భంగా కోట నీలిమ మీడియాతో మాట్లాడుతూ.. బోనాల ఉత్సవాలు మన అందరి పండుగ అని తెలిపారు. బోనాల సందర్భంగా ఎంతో చరిత్ర కలిగిన మహంకాళి అమ్మవారి దర్శనం, బోనాలు సమర్పించేందుకు వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు వస్తారని పేర్కొన్నారు. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. 13వ తేది తెల్లవారుమున 3 గంటల నుంచే బోనాలు సమర్పించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేశామనీ.. భక్తులు క్యూ లైన్లలో ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నామన్నారు. శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా పోలీస్ డిపార్ట్మెంట్ వారు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రభుత్వం వివిధ ప్రాంతాల నుంచి అదనపు పోలీసు బలగాలను రప్పించిందని పేర్కొన్నారు. భక్తులకు



తాగునీరు అందించేందుకు జీహెచ్ఎంసీ వాటర్ వర్క్స్, చెప్పుల స్టాండులు, ప్రసాదం, శానిటేషన్ వర్క్స్ ఇలా అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. అన్ని డిపార్ట్మెంట్లపై శ్రద్ధ పెడుతూ బోనాల విజయవంతానికి కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్జీవో ఇళ్ల స్థలాలపై తుది నిర్ణయం తీసుకోండి: హై లెవల్ కమిటీ ఏర్పాటు చేయాలి

## గచ్చిబౌలి ఎన్జీవోల ఇళ్ల స్థలాల సాధన సమితి డిమాండ్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: గచ్చిబౌలి ప్రాంతంలోని ఎన్జీవోల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు ఐఏఎస్ అధికారులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ప్రభుత్వం తక్షణమే ఏర్పాటు చేయాలని, తుది అర్హుల జాబితాను ప్రకటించాలని గచ్చిబౌలి ఎన్జీవోల ఇళ్ల స్థలాల సాధన సమితి ప్రభుత్వాన్ని కోరింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సమితి అధ్యక్షుడు పాండురంగారావు, కార్యదర్శి నర్సింగరావు మాట్లాడుతూ, సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగులు ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నా ఇప్పటివరకు ప్రభుత్వం తుది జాబితాను విడుదల చేయకపోవడం విచారకరం అని అన్నారు. న్యాయస్థానాల్లో పోరాటం చేసి కేసులు తమకు అనుకూలంగా పరిష్కారం అయినప్పటికీ, అర్హులైన వారికి ఇప్పటికీ స్థలాలు కేటాయించకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఏర్పాటు చేసిన ఏపీ ఎన్జీవోస్‌కి అనుసంధానంగా ఏర్పడిన భాగ్యనగర్ టీఎన్జీవోస్ వ్యవహార శైలిపై గట్టి విమర్శలు చేశారు. “భాగ్యనగర్ టీఎన్జీవోస్ ప్రవర్తన వల్లే తుది జాబితా ఆలస్యం అవుతోంది. అక్రమాలు జరుగుతున్నాయి. వాటిపై ప్రభుత్వం వెంటనే దృష్టి పెట్టాలి,” అని వారు పేర్కొన్నారు. మాజీ మంత్రి అండదండల తో గత పాలక వర్గం సభ్యులు తమకు తీరని అన్యాయం చేశారని, లక్షల రూపాయలు తీసుకుని నిబంధనల కు విరుద్ధంగా వ్యవహరించిన గత అసోసియేషన్ అధ్యక్షులు అర్హతలు లేని వారికీ సభ్యత్వం ఇచ్చి తమకు అన్యాయం చేశారని ఆరోపణలు చేశారు. ఐఏఎస్ అధికారులతో కూడిన హైపవర్ కమిటీని ఏర్పాటు చేసి తుది అర్హుల జాబితాను విడుదల చేయాలని, అలాగే ఇప్పటిదాకా జరిగిన అన్ని అక్రమాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సమితి డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో ఇతర సభ్యులు కూడా పాల్గొని ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా విమర్శించారు. “ఇది ఉద్యోగుల హక్కుల కోసం జరుగుతున్న పోరాటం అని,ఇప్పుడు ప్రభుత్వం న్యాయం చేయాల్సిన సమయం వచ్చింది,” అని వారు స్పష్టం చేశారు. తమకు న్యాయం చేయాలి అని, అసోసియేషన్ లో అక్రమాలకు పాల్పడిన గత పాలక వర్గం పై వెంటనే చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని వారు ప్లేకార్డు లు ప్రదర్శించి నినాదాలు చేశారు.

# ఇతరులను ఇబ్బంది పెట్టడం స్వేచ్ఛ కాదు

## యువత ఉన్నతంగా ఎదగాలి : సీఐ శ్రీనివాసులు



సనత్ నగర్,మేజర్ న్యూస్:రాజ్యాంగం ప్రతి పౌరుడికి భావ ప్రకటన స్వేచ్ఛ ఇచ్చింది..అయితే ఇతరులను ఇబ్బంది పెట్టేందుకు కాదు..అలా ఇతరులను ఇబ్బంది పెట్టడం స్వేచ్ఛ కాదని సనత్ నగర్ పోలీసు స్టేషన్ సీఐ శ్రీనివాసులు స్పష్టం చేశారు.వీధుల్లో అల్లరి మూకలుగా తిరుగుతున్న యువతను,వారి తల్లిదండ్రులను శనివారం పోలీసు స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వీధుల్లో పోరాటాలు,బైక్ రేసింగులు,ఇతరులను ఆటపట్టించడం సరదాగా అనిపిస్తాయన్నారు.కానీ అదే మనకు కానీ, మన ఇంట్లో వాళ్ళకు కానీ జరిగితే బాధిస్తాయన్నారు.అందుకే రహదారులపై, వీధుల్లో గుంపులుగా చేరి ఇతరులకు ఇబ్బంది కలిగించేలా వ్యవహరించొద్దని యువతకు సూచించారు.అలా చేయడం వల్ల హీరోయిజం అనిపిస్తుందేమో కానీ..కుటుంబ సభ్యులకు సమాజంలో తలవంపులు తెస్తుందనే విషయం మరచిపోవద్దన్నారు.చదువుకునే వారికి అర్థరాత్రి వేళ వీధుల్లో తిరిగే పనేముంటుందని ప్రశ్నించారు.హాయిగా తిని,చదువుకొని,నిద్రపోతే ఇంట్లో వారికి కూడా ప్రశాంతంగా ఉంటుందన్నారు.వీధుల్లో కూడా శాంతిభద్రతల సమస్య తలెత్తవని,నలుగురిలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు.అర్థరాత్రి,అపరాత్రి అని లేకుండా వీధుల్లో తిరిగే చాలా మంది యువత చెడు వ్యసనాలకు బానిసలై ఆరోగ్యాన్ని,మానసిక సమతుల్యతను చేజేతులా నాశనం చేసుకోవడం విచారకరమన్నారు.వారిని మందిలిస్తే మార్పు వచ్చి జీవితంలో క్రమ శిక్షణ అలవరచుకుంటారనే నమ్మకం తమకుందన్నారు.అందుకే తొలిసారి కౌన్సిలింగ్ ఇచ్చి వదిలేస్తున్నామన్నారు.కానీ ఇదే విధంగా ప్రజా జీవనానికి ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని హెచ్చరించారు.తల్లిదండ్రులు కూడా మంచి చెడుల విచక్షణను పిల్లలకు నేర్పించాల్సిన బాధ్యతను విస్మరించొద్దని స్పష్టం చేశారు.సంస్కారం ఇంటి నుంచి మొదలై,విద్యా సంస్థలో మెరుగై సమాజానికి ఉత్తమ పౌరులను అందించేదిగా ఉండాలని ఆకాంక్షిస్తున్నామని తెలియజేశారు.యూనిఫాంలోనే పోలీసులు ఉంటారనే భ్రమలు పెట్టుకోవద్దని.. మఫ్టీ లో కూడా పోలీసులు నిఘా ఉంచుతారని స్పష్టం చేశారు.కాబట్టి బుద్ధిగా చదువుకొని ఉన్నతంగా ఎదగమని హితవు పలికారు.తల్లిదండ్రుల పేరును,గల్లీ పేరును మంచిగా నిలబెట్టాలని సూచించారు.

# రైతుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లిస్తాం

## – జిల్లా విజయడైరీ డిప్యూటీ డైరెక్టర్ మోహన్ మురళి

కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 12): విజయ డైరీ నుంచి రైతులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను ఎండితో మాట్లాడి వెంటనే చెల్లించేలా చూస్తామని రంగారెడ్డి జిల్లా విజయడైరీ డిప్యూటీ డైరెక్టర్ మోహన్ మురళి అన్నారు. కేశంపేట మండల కేంద్రంలోని బీఎంసీయులో శనివారం పాల కేంద్రాల అధ్యక్షులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రైతుల నుంచి పాల కేంద్రాల్లో నాణ్యమైన పాలను సేకరించి సంస్థ అభివృద్ధికి దోహదపడాలని, నాణ్యమైన పాలతో సంస్థలకు మంచి లాభాలు, పేరు వస్తుందని తెలిపారు. ఎండిఈ కార్యక్రమంలో కేశంపేట బీఎంసీయు అధ్యక్షుడు పిల్లి అమరేష్‌యాదవ్, పాల కేంద్రాల అధ్యక్షులు నిదురం అంజనేయులు, రమేష్, జనార్దన్‌రెడ్డి, పులిమామిడి అంజనేయులు, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తన కుమారుడిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోండి: బాధిత తల్లిదండ్రుల విజ్ఞప్తి



**పోలీసులపైనా తీవ్రమైన ఆరోపణలు జూబ్లీహిల్స్ ఏసీపీ ఖండన**

సోమాజిగూడ/మేజర్ న్యూస్: గతేడాది డిసెంబర్‌లో తన కుమారుడిపై విచక్షణ రహితంగా దాడి చేసిన వ్యక్తులు, పోలీసులు ఎదురుగా ఉన్నా చర్యలు తీసుకోకపోవడంతో న్యాయం కోసం తాము అల్లాడుతున్నామని బాధిత బాలుడి తల్లిదండ్రులు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు.సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాంబాబు అలియాస్ మహమ్మద్ ఇస్మాయిల్, కనకదుర్గ అలియాస్ ఫాతిమా దంపతులు మాట్లాడుతూ, డిసెంబర్ 15న తమ కుమారుడు స్నానం చేస్తున్న ఓ వ్యక్తిని అనుకోకుండా వీడియో తీసిన నేపథ్యంలో, పక్కింటి వ్యక్తులు తమ కుమారుడిపై దాడికి పాల్పడ్డారని, అనంతరం పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లిన తండ్రి మాట్లాడుతూ పోలీసులే స్టేషన్‌లో ఆయన కుమారుడిపై దాడి చేశారని, ఆ ఘటన తర్వాత బాలుడు నడవలేని స్థితికి చేరుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.“ఇప్పటివరకు ఉస్మానియా హాస్పిటల్‌తో పాటు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు అందిస్తున్నా, ఎలాంటి మార్పు కనిపించడంలేదు. మేము పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదు. చివరకు మానవ హక్కుల కమిషన్‌కు వెళ్తే, పోలీసులు మాకు ఫోన్ చేసి ఒత్తిడి చేశారు,” అని తెలిపారు.పోలీసులు తమ కి న్యాయం చేయకపోతే మళ్లీ తాము మానవ హక్కుల కమిషన్‌కు వెళ్తే “ఇంతటితో వదిలేయండి” అంటూ సహాయం పేరుతో ఒత్తిడి చేశారని, తాము న్యాయపరంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. బాలుడు ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడనీ, ఎన్సీసీలో కూడా పాల్గొంటున్నాడనీ చెప్పారు. **పోలీసుల స్పందన:** ఈ ఆరోపణలపై జూబ్లీహిల్స్ ఏసీపీ స్పందిస్తూ, రాంబాబు కుటుంబం చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఖండించారు. “బాలుడు నరాల సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడని వైద్య నిపుణుల నివేదికలు స్పష్టంగా పేర్కొన్నాయన్నారు.బాధిత కుటుంబం కావాలనే పోలీసులపై తప్పుడు ఆరోపణలు చేస్తోంది,” అని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.